ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
మంగళవారం 16-09-2025
పేజీలు : 15



# ఆదివాసీల ఆచారాలు దెబ్బతినకుండా గుడి ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తాం

- యుద్ధ ప్రాతిపదికన గుడి నిర్మాణం : అమ్మవార్ల చరిత్ర తెలిసేలా చర్యలు తీసుకుంటాం
- పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ,పగిడిద్దరాజు, గోవిందరాజుల ఆచారాలు దెబ్బతినకుండా అమ్మవార్ల గద్దెలను సుందరంగా తీర్చిదిద్దుతామని,యుద్ధ ప్రాతిపదిక పై గుడినిర్మాణ ఏర్పాట్లు చేసి భక్తులకు అందుబాటులో తేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్కఅన్నారు.గిరిజనుల ఆచారాలు సాంప్రదాయాలు పూజార్ల అభిప్రాయం మేరకే నూతన గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని మంత్రి స్పష్టం చేశారు. సోమవారం తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణంలో గిరిజన పూజారులు, ఆర్కిటిక్,దేవాదాయ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ శబరీష్, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావులతో కలిసి మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు.

మిగతా 7లో...

# అతివలే కీలకం



వరంగల్, సెప్టెంబరు 15: జిల్లాలో త్వరలో నిర్వహించనున్న పరిషత్ ఎన్నికల్లో మహిళలు కీలక పాత్ర పోషించనున్నారు. పరిషత్‌లకు సంబంధించి తుది ఓటరు జాబితాను బుధవారం ఎంపీటీసీ, జడ్పీటీసీ నియోజకవర్గాల వారీగా అధికారులు ప్రకటించారు. ఓటరు జాబితాలో పురుషుల కంటే మహిళలు మంది అధికంగా ఉన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జడ్పీ సీఈవో, ఆయా మండలాల్లో ఎంపీడీవోలు, ఎంపీవోలు ఈనెల 5న జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాతో పాటు, పోలింగ్ స్టేషన్ల జాబితాలను ప్రచురించారు. వాటిపై అభ్యంతరాలను ఈనెల 8వ తేదీ వరకు లిఖిత పూర్వకంగా దరఖాస్తుకు అవకాశం కల్పించారు. వాటిని ఈనెల 9వ తేదీన పరిష్కరించి, 10వ తేదీన తుది జాబితా ప్రచురించాలని ఎన్నికల సంఘం ఆదేశించడంతో షెడ్యూల్ ప్రకారం ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. ఓటరు తుది జాబితాలో పురుషుల కంటే మహిళలు అధికంగా ఉండడంతో త్వరలో జరిగే మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో అతివల ఓట్లు కీలకం కానున్నాయి.

# వెన్నుపోటుదారుడు కడియం శ్రీహరి

- దమ్ముంటే ప్రజల్లోకి రాజీనామా చేసిరావాలి
- జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి):** జనగామ ఎమ్మెల్యే పల్లె రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, నన్నపనేని నరేందర్, అన్నారు. రఘునాథపల్లి మండలం లోని కుర్చపల్లి, గోవర్ధనగిరి, కోమల్ల గ్రామాల రైతులకు సాగునూరు అందించాలని సంకల్పంతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య చేపట్టిన పాదయాత్రకు వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతాంగానికి యూరియా సాగునీరు అందించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రైతుల పక్షాన పోరాడేందుకు పాదయాత్ర చెప్పిన రాజయ్యను హౌస్ అరెస్టు చేయడం సరికాదన్నారు. కడియం శ్రీహరి తన అనుచర గుండాలతో రాజకీయం చేస్తున్నాడని దాన్ని తిప్పి కొట్టేందుకు టిఆర్ఎస్ రైలు సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు. టిఆర్ఎస్ లో ఉంటూ ఎమ్మెల్యేగా గెలవడానికి డబ్బులు తీసుకొని బిడ్డ భవిష్యత్తు కోసం తల్లిలాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ లో చేరడం సిగ్గుచేటు అని వారు అన్నారు. టిఆర్ఎస్ హయం లో ఉన్న సమయంలోనే టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఉప ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా ఎమ్మెల్యేగా గెలిపించి గెలిపించుకున్నారని ఏమి తక్కువైందని కాంగ్రెస్ లో చేరావని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో 104 కోట్లు ఖర్చుచేసి రిజర్వాయర్లు నిర్మిస్తే కాంగ్రెస్ పార్టీ మాయం లో జరిగిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కడియం శ్రీహరి మొదటి నుండి వెన్నుపోటు పొడిసే మన స్తత్వం కలవాడని అందుకే టిడిపిలో ఉండి టిడిపికి, టిఆర్ఎస్ లో ఉండి కెసిఆర్ కు వెన్నుపోటు పొడిచాడని ఇది ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని అన్నారు. కుర్చపల్లి ప్రజలకు ఘట్కేసర్ లోని నీలిమా ఆస్పత్రిలో ఉచిత వైద్యం చేస్తామని, గ్రామస్తులు సద్విని యోగం చేసుకోవాలని పల్లా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్నే సిద్ధి లింగం, కొమరవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ చేవెళ్ళి సంపత్, ఇన్చార్జి వై కుమార్ గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముప్పట్ల విజయ్, మడ్లపల్లి సునీత –రాజు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు నాయకులు బొంగు ఐలయ్య, కొయ్యడ స్వామి, గవ్వని నాగేశ్వరరావు, గూడ కిరణ్, లోక్కుంట్ల సృజన్ కుమార్, ఎడ్ల బాలరాజు, ఆంజనేయులు,ఆయా గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ సంపత్ రావు**




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం (71) దరఖాస్తులు రాగా, అందులో (26) రెవెన్యూ, (06)ఇందిరమ్మ ఇండ్లు కోసం,(07)పెన్షన్,(06) ఉద్యోగం,(26)ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖా అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ ప్రజా వాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన ట్రాఫిక్ సీఐ కె సుజాత

**వరంగల్ సిటీ, సెప్టెంబర్15(ప్రజాజ్యోతి):** వరంగల్ మహా నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్న నేపథ్యంలో వరంగల్ ట్రాఫిక్ సిఐ కే సుజాత వాహన దారులకు ట్రాఫిక్ నిబంధనల మీద అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ కంపెనీ అయిన ఎల్ అండ్ టి కార్మికులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ పోలీసుల కీలక సూచనలు చేశారు. అందులో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవడం ముఖ్యం. వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, పత్రాలు వెంట ఉండాలి. అతివేగం ప్రాణాంతకం, నిర్ణీత వేగ పరిమితిలో మాత్రమే ప్రయాణించాలి. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు మార్కింగ్‌లను తప్పక పాటించాలి. రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం సిఐ సుజాత మాట్లాడుతూ వరంగల్ పోలీసులు, ప్రజల సహకారంతో సురక్షితమైన ట్రాఫిక్ ఇబ్బందులు లేని నగరాన్ని నిర్మించవచ్చని తెలిపారు. అనంతరం ఎల్ అండ్ టి కంపెనీ వర్కర్లు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించినందుకు సిఐ సుజాతను అభినందించారు. భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఈ అవగాహన కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## డబ్ల్యుఓ కార్యాలయంలో వికలాంగుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** దివ్యాంగుల త్రి చక్ర వాహనాల లబ్ధిదారుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ డిడబ్ల్యుఓ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఇట్టి సర్టిఫికెట్ ల పరిశీలనకు సుమారు 100 మంది వికలాంగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో దివ్యాంగులకు సమోసాలు పంపిణీ చేశారు. వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ వీరందరికీ స్వయంగా సమోసాలు పంపిణీ చేయడం జరిగింది. అందుకు అక్కడ ఉన్న దివ్యాంగులందరూ అజీమ్ కు ధన్యవాదాలు తెలిపారు.



## 17 న నిర్వహించనున్న ప్రజాపాలన వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి) :** అజాం జాహి గ్రౌండ్స్ లో నిర్మిస్తున్న కొత్త కలెక్టరేట్ (ఐడిఓసి) ప్రక్క ప్రదేశంలో నిర్వహించనున్న ఈ వేడుకలను పురస్కరించుకుని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, డీసీపీ అంకిత్ కుమార్, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ముఖ్య అతిథి తో పాటు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పక్కాగా పర్య వేక్షించాలని అన్నారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లు, షామియానా, బారీ కేడింగ్, శానిటేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర ఏర్పాట్ల గురించి సంబంధి త శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## సేవాపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**- బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్ల పెల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నగరంలోని ఖిలా వరంగల్ 38వ డివిజన్ లోని పడమర కోట ముదిరాజ్ భవనంలో మండల కన్వీనర్ ఎల్లబోయిన చంద్ర మోహన్ అధ్యక్షతన సేవా పక్షం కార్యక్రమం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లో సేవాపక్ష కార్యక్రమాలు అన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులను, కార్యకర్తలను, మహిళా కార్యకర్తలను కోరారు. సేవాపక్ష కార్యక్రమాలు : సెప్టెంబర్ 17న రక్తదాన శిబిరం- జిల్లా అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో నిర్వహించాలి. ఒక్కో రక్తదాన శిబిరంలో కనీసం 75 యూనిట్లు తగ్గకుండా నిర్వహించాలి. 18వ తేదీన ఆత్మ నిర్భర భారత్, వికసిత్ భారత్ అంశాలపై, మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీలో స్థాయిలో చిత్రలేఖనం నిర్వహించాలి. మరియు స్వచ్ఛభారత్ - శక్తికేంద్రం, మండల కేంద్రంలో ముఖ్యమైన స్థానాలలో నిర్వహించాలి. స్వచ్ఛభారత్ చేయడానికి ముందు పరిసరాల ఫోటో, స్వచ్ఛభారత్ నిర్వహించిన తర్వాత పరిసరాల ఫోటో, చిన్న వీడియోలు తీయాలి. ఈ కార్యక్రమానికి స్థానిక సెలబ్రిటీలను ఆహ్వానించాలి. 21వ తేదీన నమో మారథాన్, యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో 2-3 కి.మీ నిర్వహించాలి. యువత, విద్యార్థులను భాగస్వామ్యం చేయాలి. 25వ తేదీన (1) ప్రవాస్- బూత్‌అయిలో మొక్కలు నాటడం, దీన్‌దయాళ్ జీకి నివాళులు అర్పించడం, ప్రసంగం (2) జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం (3) డాక్యుమెంటరీ ప్రదర్శన, (4) ఖాదీ స్టాల్, 27వ తేదీన దివ్యాంగులకు సన్మానం, దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ- ఎంపీ, ఎమ్మెల్యేల నియోజకవర్గాలలో నిర్వహించాలి. 28వ తేదీనవిశిష్ట (పద్మశ్రీ, పద్మభూషన్, పద్మ విభూషన్, అర్జున అవార్డ్ పొందిన) వ్యక్తులకు సన్మానం- హైదరాబాద్, అక్టోబర్ 02న మహాత్మా గాంధీజీకి నివాళులు, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రాలకు పుష్పాంజలి, ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, జిల్లా నాయకులు సిద్ధం నరేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, కార్యక్రమ కన్వీనర్ కర్నే రవీందర్, కొంతం సంగీత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎల్లబోయిన చంద్రమోహన్, డివిజన్ అధ్యక్షులు అంకాల జనార్ధన్, కర్నే వాసుదేవ్, మాజీ డివిజన్ అధ్యక్షులు శ్రీరామోజీ మోహనా చారి,గోల రాజ్ కుమార్, ఆరె కార్తీక్, మరియు మండల పదాధికారులు, బూత్ అధ్యక్షులు, స్థానిక నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వాటర్ ట్యాంక్ ఎక్కి యువకుడు హల్చల్



**కాళేశ్వరం, సెప్టెంబర్ 15,ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పుణ్య క్షేత్రమైన కాళేశ్వరం లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి యువకుడు హల్చల్ చేశాడు,కాళేశ్వరం గ్రామనికి చెందిన రాకేష్ అనే తీర్థ పురోహితుడు గోదావరి వద్ద శ్రాద్ధకర్మ పూజలు గత కొంతకాలంగా చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గోదావరి వద్ద రాకేష్ శ్రాద్ధ కర్మ పూజలు చేసేందుకు అక్కడి బ్రాహ్మణ సంఘం వారు నిరాకరించారు. దింతో రాకేష్ మనస్థాపానికి గురై సోమవారం పెట్రోల్ బాటిల్ పట్టుకొని వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి నిరసన తెలిపాడు.స్థానికులు సమాచారం తోపోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. బ్రాహ్మణ సంఘం సభ్యులు రాకేష్ ను గోదావరి వద్ద శ్రాద్ధకర్మ లు యధావిధిగా చేసుకొనుటకు అనుమతించడం తో పోలీసులు నచ్చజెప్పిన అనంతరం రాకేష్ వాటర్ ట్యాంక్ పై నుండి కిందికి దిగిరావడం తో అందరు ఊపిరిపీల్చుకున్నారు.



# పెన్షన్ పెంచకుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలి

**తరిగొప్పుల సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**
ఈరోజు జనగామ జిల్లాలోని తరిగొప్పుల మండలం తాసిల్దార్ కార్యాలయం ముట్టడి విహెచ్పీఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చాల వంశీ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా (విహెచ్పీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వృద్ధులకు, వితంతువులకు, చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000, వికలాంగులకు 4000 నుండి 6000 లకు పెన్షన్లు పెంచుతామని చెప్పి మోసం చేసిందని మండిపడ్డారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని సుమారుగా 22 నెలలు గడిచినా ఇప్పటివరకు పెన్షన్ పెంచకపోవడం, కొత్త పింఛన్లు మంజూరు చేయకపోవడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుమారుగా రెండు నెలల నుండి రాష్ట్రంలో పెన్షన్లపై పెద్ద యుద్ధం జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు.ఇప్పటికైనా పెన్షన్లు పెంచకపోతే వెంటనే రేవంత్ రెడ్డి




ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సుంకరీ ఐలయ్య, మల్లయ్య, మామిడాల వెంకటయ్య, యాదయ్య, రోసమ్మ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులు,వృద్ధులు,వితంతువులు తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

**టేకుమట్ల సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి న్యూస్:**
ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగఆదేశాల మేరకు మండల కేంద్రంలో విహెచ్ పిఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామ్ చందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రేణికుంట్ల శంకర్ మాదిగ,వికలాంగుల మండల అధ్యక్షుడు అంబుల కుమారస్వామియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తహసీల్దార్ ముట్టడి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళిమాదిగ హాజరై తహసీల్దార్ విజయలక్ష్మి కి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడాతురాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఎలక్షన్ మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా వృద్ధులకు వితంతువులకు 2000 నుంచి 4000, వికలాంగులకు 4000 నుంచి 6000ఇస్తామని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కి ఇప్పటికి 22 నెలలుగడుస్తున్న వికలాంగులను,వృద్ధులను,వితంతువులను,సామాజికపింఛనుదా రులనుపట్టించుకునేనాధుడే కరువాయాడని ప్రతిపక్షం అడగదు పాలక పక్షం ఇవ్వదు అనేవిధంగా ఉందన్నారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ నెల 8వ తారీఖున జిల్లా కలెక్టర్ల ముట్టడి కార్యక్రమం చేయడం జరిగింది. అదేవిధంగా ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాలలో తాహసిల్దార్ కార్యాలయల ముట్టడికి పిలుపునివ్వడంతో మందకృష్ణ ఆదేశాలను అనుసరిస్తూ ఈరోజు తాహసిల్దార్




కార్యాలయం ముట్టడి చేయడం జరిగిందని ఆయనఅన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వృద్ధులకు, వికలాంగుల కు,వితంతువులకు,సామాజిక వర్గాల పింఛన్ దారులకు పింఛన్ పెంచేదాకా పోరాటం ఆగేప్రసక్తిలేదనిఆయన డిమాండ్ చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్ లోపు పింఛన్ పెంచి ఇవ్వకపోతే వృద్ధులు వికలాంగులు, వితంతువులు, సామాజిక పింఛనుదారుల సత్తా ఏమిటోచూపెడతామని ఆయనహెచ్చరి ంచారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ,ఎంఎస్పి మండల ప్రధాన కార్యదర్శి అంబాల సారయ్యమాదిగ, ఎంఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు మచ్చ పైడిమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అక్కల రాజయ్య మాదిగ, భద్రయ్యమాదిగ, ఆయా గ్రామాల వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, సామాజికవర్గాల పింఛను దారులుతదితరులు పాల్గొన్నారు.

# తరిగొప్పుల 9వ వార్డ్ లో ప్రజల కష్టాలు....తాగునీరు సమస్య, దోమల బెడద




**తరిగొప్పుల సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**
గ్రామంలోని 9వ వార్డ్ లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ట్యాంక్ దగ్గర ఉన్న బోర్ నుంచి వస్తున్న వృధా నీరు ఇంతకు ముందు పక్కనే ఉన్న బావిలోకి వెళ్ళేది. అయితే ఆ బావిని పూడ్చే యడంతో నీరు రోడ్డుపై నిల్వ అవుతూ మురుగునీటి సమస్య ను సృష్టిస్తోంది. పలుమార్లు ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని కార్యదర్శి కి విజ్ఞప్తి చేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకో లేదు. పైగా బోర్ మోటార్ స్టార్టర్ డబ్బా తీసుకె ళ్లడం తో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నదే సమయంలో నిల్వ నీటితో దోమలు విస్తరిం చి, కాలనీలో దోమల బెడద పెరిగిపోయింది. చిన్నపిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. “వెంటనే దోమల మందు పిచికారీ చేయించి, ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలి” అని కాలనీ వాసులు అధికారులను వేడుకుంటున్నారు.



# బావిలో పడి వృద్ధురాలు మృతి

**వెంకటాపురం,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని నేలారిపేట గ్రామానికి చెందిన వృద్ధురాలు బావిలో పడి చనిపోయిన ఘటన ఆ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.పోలీసుల తెలిపిన కథనం ప్రకారం సంగం సమ్మక్క(60)అను ఆమె గత రెండు నెలలుగా కడుపునొప్పితో బాధపడుతుండగా కొడుకు సంగం బుచ్చన్న ఆసుపత్రిలో చూపించగా ఆమె మందులు వాడుతున్నది.గత రెండు రోజుల నుండి మరల కడుపునొప్పి వస్తుండడంతో కుటుంబ సభ్యులతో వృద్ధాప్య స్థితిలో ఉన్న నాకు పదే పదే కడుపునొప్పి వస్తుందని బ్రతికి కుటుంబానికి భారం కాకూడదని బాధపడుతుండేదని,ఈ క్రమంలో ఆదివారం రాత్రి భోజనం చేసి పడుకుంది సోమవారం ఉదయం 6:గంటల సమయంలో కొడుకు నిద్రలేచి వెళ్లి చూడగా అతని తల్లి కనిపించకపోవడంతో ఆమె గురించి వెతుకుతున్న క్రమంలో ఇంటి ఎదురుగా ఉన్న భావి వద్ద ఆమె చెప్పులు,కర్ర కనిపించడంతో వెంటనే అక్కడికి వెళ్లి చూడగా ఆమె శవం నీటిలో తెలియాడుతున్నది.గమనించిన అతను చుట్టుపక్కల వారి సహాయంతో బయటకు తీశారని,తన తల్లి వృద్ధాప్య స్థితిలో కడుపు నొప్పి భరించలేక జీవితం మీద విరక్తి చెంది బావిలో దూకి చనిపోయినదని మృతురాలి కొడుకు సంగం బుచ్చన్న పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపారు.



# హిందీ భాషా దినోత్సవం

**నర్సంపేట/ప్రజాజ్యోతి:** జెడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన జాతీయ భాష అయిన హిందీ దేశ సమగ్రతకు సమైక్యతకు దోహదపడుతుందని హిందీ సాహిత్యం గేయ రచన సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యే రీతిలో ఉంటుందని ఆయన వివరించారు హిందీ నేర్చుకుంటే భారతదేశం అంతా తిరిగి రావచ్చని దేశంలోని ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని పెంచడంలో హిందీ భాష ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని అన్నారు కావున విద్యార్థిని విద్యార్థులంతా చిన్ననాటి నుండే హిందీ భాష పట్ల అభిరుచిని పెంపొందించుకొని చదవడంలోనూ రాయడంలోనూ మంచి నైపుణ్యాన్ని సాధించాలని ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన హిందీ పాటల నృత్యాలు అందరిని అలరించాయి చిన్నారులు హిందీ భాషలో హిందీ యొక్క విశిష్టతను గురించి అనర్గళంగా మాట్లాడి అందరి మన్ననలను అందుకున్నారు వివిధ చార్ట్ ను తయారు చేసి ప్రదర్శించారు పాటలు హిందీ నినాదాలు స్క్రిప్ట్స్ చక్కగా ప్రదర్శించిన విద్యార్థి విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ప్రశంసించారు కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా రూపొందించిన హిందీ ఉపాధ్యాయులు బి రవి కుమార్ ను ప్రధానోపాధ్యాయులు అభినందించారు .తదనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధాన నం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి అర్పిత, ఎంఏ సాదత్, ఏ చంద్రకళ, ఎండి రాయబోస్, వి రవికుమార్, బి రవీందర్, బి రమేష్, ఎం రాజేష్, సిహెచ్ సంతోష్, విద్యార్థిని పాల్గొన్నారు.




# లోయర్ మానేరు డ్యామ్ లోకి వరద నీరు చేయడంతో గేట్లు ఎత్తివేత

**టేకుమట్ల సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి న్యూస్** :రాష్ట్రంలో వర్షాలు విపరీతంగా కురుస్తుండడంతో మానేరు వాగులు దాటే ప్రయత్నాలు చేయవద్దని టేకుమట్ల మండల తాసిల్దార్ విజయలక్ష్మి అన్నారు.మిడ్ మానేర్రిజర్వాయర్నుండివస్తున్నవరదడ్యామ్లోకివచ్చిచేరుతుండడంతోప్రాజెక్టునీటిమట్టంక్రమంగాపెరుగుతుంది.సోమవారం రాత్రి తొమ్మిది గంటలకి స్పిల్వే వరదగేట్లుఎత్తి 4000 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలే అవకాశం ఉన్నందున పశువులు,గొర్ల కాపరులు,చేపలు పట్టేవారు,రైతులు మరియు సామాన్య జనం మానేరు నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని తాసిల్దార్ విజయలక్ష్మి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# వికలాంగులకు పెన్షన్ లు తక్షణమే పెంచి..రాజకీయంలో భాగస్వామ్యం కల్పించాలి

**-ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ**

**-వికలాంగులకు రూ.6000 వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికుల పెన్షన్లు రూ.4000 కండరాల క్షీణత కలిగిన వారికి రూ.15000 వెంటనే అమలు చేయాలని**

**సంగెం,సెప్టెంబర్15(ప్రజాజ్యోతి):** వికలాంగులకుచేయుతపెన్షన్లు తక్షణమే పెంచి..రాజకీయలలో భాగస్వామ్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ డిమాండ్ చేశారు.సోమవారం రోజున మండల కేంద్రంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి పిలుపులో భాగంగా ఏమార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోదూరు రాజు మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టాచ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు వికలాంగులు చేయుత పెన్షన్ దారులతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వరకు చేరుకొని చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే వికలాంగులకు 6000 రూపాయలను పెంచాలని అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత బీడీ కార్మికుల పెన్షన్లు 4000 రూపాయలు కండరాల క్షీణత కలిగిన వారికి 15000 రూపాయలు అమలు చేయాలని ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్ లు మంజూరి చేయాలని డిమాండ్




చేశారు.వికలాంగులకు రాజకీయంలో భాగస్వామ్యం కల్పించాలని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తక్షణమే తీసుకువెళ్లాలని కోరారు.ధర్నా నిర్వహించిన అనంతరం డిప్యూటీ తహసిల్దార్ వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో కట్ల అశోక్ మాదిగ,చిర్ర బాబు మాదిగ,మధు సర్పంచ్ వికలాంగుల సీనియర్ నాయకుడు వికలాంగుల మండల కన్వీనర్ మామిడాల రవీందర్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ మాజీ డీఈఓ జ్ఞానేశ్వర్ పై ప్రజావాణిలో ఫిర్యాదు

**వరంగల్ సిటీ, సెప్టెంబర్15(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా ఇంచార్జ్ విద్యాశాఖాధికారి గా గత నెల ఆగస్టు వరకు పనిచేసిన జ్ఞానేశ్వర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు దాఖలు అయింది. ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి విద్యాశాఖలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడి లక్షల రూపాయలు దండుకొని, ఉపాధ్యాయులను మానసికంగా, దౌర్జన్యంగా ఒత్తిడికి గురిచేసి, ప్రమోషన్స్, బదిలీ ప్రక్రియలో అడ్డగోలుగా లంచాలు తీసుకొని అవినీతికి పాల్పడిన జ్ఞానేశ్వర్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని కోరుతూ అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబరు పాలకుర్తి విజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు. **ఆయన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి.**మాజీ డిఈఓ జ్ఞానేశ్వర్ అహంకారపూరితంగా ప్రవర్తిస్తూ ఏఎంఓ సుజన్ తేజ్ ను కులం పేరు ప్రస్తావిస్తూ దూషించి అవమానించారని పేర్కొన్నారు.జిహెచ్ఎం రవీందర్ కు రావలసిన ఇంక్రిమెంట్ డబ్బులు పెండింగ్ లో ఉంచి లంచం ఇస్తేనే పని ముందుకు పోతుందని హెచ్చరించి సదరు ఉపాధ్యాయుడిని భయభ్రాంతుల కు గురి చేశారని ఆరోపించారు.ఉపాధ్యాయుల స్పోజ్ బదిలీలు, పోస్టింగ్ విషయంలో అనేక అక్రమాలు అవినీతి లంచగొండి తనానికి పాల్పడి లక్షల రూపాయలు దండుకున్నారని పేర్కొన్నారు. పెద్ద మొత్తంలో డబ్బులు దండుకొని ఎయిడెడ్ టీచర్లకు జీవో కు విరుద్ధంగా ఏక మొత్తంలో డిఎ ఏరియర్స్ క్లైయిమ్ చేశారని పేర్కొన్నారు. సస్పెన్షన్ కు గురైన ఉపాధ్యాయుల నుండి లక్షలాది రూపాయలు దండుకొని వారికి తిరిగి పోస్టింగ్స్ ఇచ్చారని పేర్కొన్నారు. డిఎస్సీ 2024 పోస్టింగ్ ల సందర్భంగా ఒకే పాఠశాలలో ఎక్కువ ఖాళీలు చూపి అవినీతి అక్రమాలకు పాల్పడి లక్షల రూపాయలు తీసుకొని పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా భారీ మొత్తం లంచాలు తీసుకొని రాత్రికి రాత్రే బదిలీ, ప్రమోషన్ ఉత్తర్వులు ఇవ్వడం, తనకు నచ్చిన వారికి నచ్చిన స్కూల్ కు ట్రాన్స్ఫర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.కార్యాలయ సిబ్బంది మహిళా ఉద్యోగి అయిన ఏసిజి కె. అరుణపై వేధింపు చర్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్.యం. ఎ. విజయలక్ష్మి కేసులో సర్దుబాటు ఉత్తర్వులు పక్కనబెట్టి ఆమెపై దుర్భాషలు మాట్లాడుతూ, బెదిరింపులకు గురి చేస్తూ వాట్సాప్ లో తప్పుడు మెసేజ్ లు పెడుతూ భయాందోళనకు గురి చేసినట్లు జ్ఞానేశ్వర్ పై ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.జ్ఞానేశ్వర్ అవినీతిపై ఉన్నత అధికారులకు పలు ఉపాధ్యాయ సంఘాలు 21 డిమాండ్లతో జిల్లా యంత్రాంగానికి మొరపెట్టు కున్నప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అతను ఇష్టానుసారం ప్రవర్తిస్తూ లక్షల రూపాయలు సంపాదించి ప్రస్తుతం నిర్మల్ జిల్లాకు బదిలీ కాబడినారని అయితే అక్కడ సైతం అవినీతికి పాల్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. కావున జ్ఞానేశ్వర్ అవినీతి అక్రమ ఆస్తులపై ఎసిబి, ఈ.డి. ఎంక్వైరీ చేయించి, అతని అవినీతి అక్రమాలపై శాఖాపరమైన చర్యలు తీసుకొని, ఉద్యోగం నుండి వెంటనే రిమూవ్ చేయాలని కోరుతూ అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మరియు వరంగల్ జిల్లా ఎస్సీఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ వరంగల్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్య శారదకు వినతిపత్రం సమర్పించారు.



# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన





**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (సెప్టెంబర్ 15):**మండలంలోని బంగ్లాపల్లి గ్రామంలో ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులు రూ.57.50 లక్షల సి సి రోడ్డు పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం శంకుస్థాపన చేశారు. గ్రామం నుండి వ్యవసాయ పొలాలకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, టెంకాయ కొట్టి అట్టి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట శ్రీ చైతన్య విద్యార్థిని ప్రభంజనం

**నర్సంపేట/ప్రజాజ్యోతిః**నర్సంపేట శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న భూక్య నిహారిక 7వ తరగతి విద్యార్థిని కి ప్రపంచ స్థాయిలో జరిగినటువంటి నాసా పోటీలలో రోడ్ మ్యాపు టు స్పేస్ ఆర్ట్ కాంటెస్ట్ డ్రాయింగ్ విభాగంలో ప్రపంచ స్థాయిలోనే మొదటి బహుమతిని గెలుచుకోవడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ కే అమర్నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ అమర్ నాథ్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు చదువుతోపాటు విద్యార్థులకు అంతరిక్షానికి సంబంధించిన విషయాలు జాతీయ స్థాయిలో జరిగే వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన విషయాలను ,సమాజానికి సంబంధించినటువంటి అనేక రకాల విషయాలను బోధించుచు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి శ్రీ చైతన్య విద్యా సంస్థలు తోడ్పడుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య గ ,డిజిఎం చేతన్ ,ఏజీఎం పద్మాకర్ కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి పాఠశాల డీన్ చిరంజీవి ,సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్ ,నాసా ఇన్చార్జ్ రాజ్ కుమార్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



# స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి**

**లింగాల గణపురం, సెప్టెంబర్, 15 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని పాత చెరువు మత్తడి పోస్తున్న శు భసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కొల్లూరు శివకుమార్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు లింగాల గణపురం మండల మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి పూలు, పసుపు, కుంకుమ ల తో స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత కడియం శ్రీహరికి మండల రైతంగాం తరుపున రుణపడి ఉంటాం నియోజకవర్గంని, మండలాన్ని ఇంతలా అభివృద్ధి చేస్తున్న మా కడియం శ్రీహరి గురించి మాట్లాడే ముందు వాళ్ళ దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు.ఉపఎన్నిక అనేది కోర్టు పరిధిలో వున్నా అంశం దాని గురించి నువ్వెందుకు మాట్లాడుతున్నావ్ రాజయ్య అవి తగ్గిచుకుంటే మంచిది అని అన్నారు ఒక ప్రజాస్వామ్యం లో వున్నా వ్యక్తిగా మేదులుకుంటే మంచిదని ఇంకోసారి మా అభివృద్ధి ప్రధాత కడియం శ్రీహరి అనిత వాక్యాలు చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాపూర్ తహసిల్దార్ కార్యాలయం ముట్టడి మహా ధర్నా విజయవంతం

**- ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ**


**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి):** ములుగుజిల్లా వెంకటాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు విహెచ్ పిఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు చిగురు దేవేందర్ ఎమ్మార్పీఎస్ చేయూత పించన్ దారుల ఆధ్వర్యంలో సోమవారం ముట్టడి మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడి హోదాలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వితంతువుల వృద్ధుల పెన్షన్ రూ.2 వేల రూపాయల నుండి రూ.4 వేలకు,వికలాంగులకు రూ.4 వేల నుండి రూ.6 వేల రూపాయల పెన్షన్ అమలు చేస్తామని మాట ఇచ్చి వృద్ధులు వితంతుల వికలాంగుల చేయూత పించన్ దారుల చేత ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చారని అన్నారు.నేటికీ 22 నెలలు గడిచిన ఇప్పటి వరకు పెన్షన్ పెంచక పోవడం పెన్షన్ దారులను మోసం చేయడమే అవుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని కోరుతూ వెంకటాపూర్ తహశీల్దార్ గిరిబాబుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈనెల 20న మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలలో కార్యదర్శులకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ




కార్యక్రమంలో విహెచ్ పిఎస్ మండల నాయకులు మెట్టు సుజాత,తైనవేని సరిత,ఆల్లెపు రవిరెడ్డి, ధనుంజయ్,చంటి సదా నందం,రెడ్డి శంకర్,బీస్కుల రవి,వృద్ధులు వితంతువులు ఇనుముల సమ్మక్క,గడ్డ మీది భద్రమ్మ,చిట్టి సాంబయ్య,పలువాల కుమారస్వామి,సరోజన, గడ్డమీది నర్సమ్మ,ముంజ కొమురమ్మ,మైస రాజయ్య, మహమ్మద్ హసీనా బేగం, పుట్టపాక సమ్మక్క,మెట్టు లక్ష్మి,మద్దూరి కేతమ్మ, మహమ్మద్ మహబూబి, కోణాల సమ్మక్క,జంగిలి ఐలక్క,చెవుల వినోద,బోడ శంకరయ్య,చెవులఐలయ్య, వేల్పుల లింగయ్య,బూస శ్రీకాంత్,రెడ్డి భాగ్యలక్ష్మి, గడ్డమీది మల్లమ్మ,బోడ పోచమ్మ,గుర్రం భాగ్యలక్ష్మి, దొమ్మటి కనకలక్ష్మి,పర్వీన్ సుల్తానా,బైకని కొమురక్క తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి ఎం.ఎస్.పి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్

**లింగాల గణపురం, సెప్టెంబర్, 15 (ప్రజాజ్యోతి)::-** విహెచ్పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు బిర్రు నాగేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల వృద్ధుల వితంతువుల పెన్షన్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దాటి వేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు పోరెడ్డి భూపాల్ రెడ్డి, వి హెచ్ పి ఎస్ నాయకులు కుంటి వెంకటయ్య, గట్టగల్ల యాదగిరి, గంగాదేవి లక్ష్మయ్య, చంద్రయ్య,వృద్ధులు రాగల్ల రాములు, ఎడ్ల స్వామి, పులికారపు



స్వామి, టంగుటూరు నరసయ్య, ప్యాట నరసమ్మ, కుంటి యాదమ్మ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు నల్ల ఉపేందర్, గండి కరుణాకర్ కళాకారుడు నల్ల ఆంజనేయులు చేయూత పెంచిందారులు గ్యార ఎల్లయ్య, రాగళ్ళ పోచయ్య,గట్టగళ్ళ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# “సేవా పక్షం” విజయవంతం చేయాలి

**డాక్టర్ వన్నాల వెంకటరమణ**



**వర్ధన్నపేట : సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తం గా నిర్వహించే “సేవా పక్షం” కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాలవెంకట రమణ బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. జాతీయపార్టీ ఆదేశానుసారం, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఖిలా వరంగల్ మండలంలో మండల అధ్యక్షులు అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కో కన్వీనర్ సంగీత్ , కర్ని రవీందర్, మండలం సేవ పక్ష కన్వీనర్ చంద్ర మోహన్ సమక్షంలో మండల పరిధిలో సేవా పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు - వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో కలిసిబీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులుడాక్టర్ వన్నాలవెంకటరమణ హాజరయ్యారు. అనంతరం డాక్టర్ వన్నాల మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు తలపె ట్టిన సేవాపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అదేవిధంగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో చేయవల్సిన కొన్ని కార్యక్రమాలు మహిళా మోర్చా తరుపునచిత్రా లేఖణం,స్వతంత్ర సమరయోధులు, పద్మశ్రీఅవార్డుగ్రహీతలకు సన్మానించుకోవడం, మండల స్థాయి లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాలని, దివ్యంగులను సన్మానించుకొనుట, దీన దయాల్ జన్మదిన పురస్కరించుకొని ప్రతి ఇంట్లో మొక్క నాటడం ద్వారా ఈ 15 రోజులు చేయవల్సిందిగా పార్టీ ఆదేశించడంతో మండల నేతలకు చెయ్యవాల్సిన కార్యక్రమాలను డాక్టర్ వన్నాల వెంకట రమణ వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, కందిమల్ల మహేష్ , సిద్ధం నరేష్,మోహన చారి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మనవరాలు బర్త్ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర.

**ప్రజాజ్యోతి ఉమ్మడి రేగొండ మండలం సెప్టెంబర్ 15:** ఉమ్మడి రేగొండ మండలం రామన్నగూడెం తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బానోతు భిక్యా నాయక్ మనవరాలుపుట్టినరోజు వేడుకల్లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట్ రమణారెడ్డి పాల్గొని ఆశీర్వదించారు.సోమవారం




హన్మకొండ లోజరిగిన ఆర్.జి తండా గ్రామ మాజీ సర్పంచ్ భిక్యా నాయక్ కుమారుడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బానోత్ వినోద్ - హర్షవర్ధిణి కుమార్తె చి.ఎవిరాన్షవినోద్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర మండల పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని ఆశీర్వదించారు.మాజీ సర్పంచ్ కుమారుడు గ్రామ కమిటీ అధ్యక్షులు బానోతు వినోద్-హర్ష వర్ధిని ప్రత్యేక ఆహ్వానం మేరకు హనుమకొండలో జరిగిన బర్త్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్ని, చిన్నారిని ఆశీర్వధించి నూతన వస్త్రాలను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంట మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్ , టిఆర్ఎస్ శ్రేణులు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాజాతీయ ఇంజనీర్ దినోత్సవం

**ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట//** జాతీయ ఇంజనీర్ దినోత్సవం సందర్భంగా, మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జయంతి పురస్కరించుకొని ఈ రోజు నర్మెట్ట సెక్షన్ ఆఫీస్ ఆవరణలో ఓ%ఢ%యం వింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పాము సుధాకర్ (ఏఈ) గారు, శ్రీ మన్నె రాజు (సబ్ ఇంజనీర్) గారిని ఘనంగా సన్మానం చేశారు.తమ సందేశంలో అధికారులు మాట్లాడుతూ %-% ఇంజనీరింగ్ వ్యవస్థ, ముఖ్యంగా విద్యుత్ రంగం సమాజ నిర్మాణానికి ఎంతో కీలకమైనది. ఈ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ప్రతినిత్యం కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుంటూ ప్రజాసేవలో ముందుకు సాగాలి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో జన్ను స్వామి, భూక్య బాలు, లైన్ మెన్లు వెంకటయ్య, కిష్టయ్య, అసిస్టెంట్ లైన్ మెన్లు యం. రాజేందర్, డి. సురేష్, పి. హేమంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కమిషన్ల కోసము నీచపు రాజకీయాలు చేసింది రాజయ్య కాదా రాజయ్య గో బ్యాక్

**-గ్రంథాలయ చైర్మన్ మార్జోడు రాంబాబు**

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలంలోని కుర్చపల్లి గ్రామంలో రాజయ్య గో బ్యాక్ అంటూ పెద్దయెత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్ల కాలంలో ఎమ్మెల్యేగా రాజయ్య వ్యవహరించి నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. నియోజక వర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న తరుణంలో ఓర్వలేక కడియంపై రాజయ్య ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తూ ఉనికి కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. కమీషన్ల కోసం కక్కుర్తితో పనులు, పదవులు, పథకాలు అమ్ముకుని నీచ రాజకీయాలు చేసింది రాజయ్య కాదా.. అని ప్రశ్నించారు. నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వెయ్యి కోట్ల నిధులు మంజూరుతో స్టేషన్ ఘనపూర్ ను సస్యశ్యామలం చేస్తుంటే.. అభివృద్ధిపై మాట్లాడాల్సింది పోయి రాజీనామా చేయాలని అనడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, మేకల నరేందర్, గాదే మహేందర్ రెడ్డి, జనగామ జిల్లా యువ నాయకుడు నీలం యువరాజ్, మైనార్టీ సెల్ నాయకుడు మహమ్మద్ ఇబ్రహీం, నామాల బుచ్చయ్య, మార్కెట్ డైరెక్టర్లు ఎండి బాష్మియా, సిద్దేశ్వర్, తోటకూరి రమేష్, మాజీ సర్పంచ్ ప్రకాష్ రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు,మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ లక్ష్యం

- మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రములు అభివృద్ధి చేసుకోవాలి
- నిజాయితీ నిబద్ధత పెట్టుబడి ద్వారా పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఏర్పాటు చేయబోతున్నాం





సంగెం,సెప్టెంబర్15(ప్రజాజ్యోతి): ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో,రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీని అభివృద్ధి చేసుకుందామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున గీసుగొండ మండల కేంద్రంలోని పిఎస్ఆర్ గార్డెన్లో గీసుగొండ సంగెం మండలాల ఇందిరా మహిళా ప్రాథమిక సహకార పాల ఉత్పత్తిదారుల సంఘాల ఈసి సభ్యుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.మహిళల భాగస్వామ్యంతో దామెరలో నూతనంగా నిజాయితీ,నిబద్ధత,మన పెట్టుబడి పేరుతో పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధికి కృషి చేయుటకు,కాల ఉత్పత్తికి,డైరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని,మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కాదు,ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.గ్రామీణ కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి,స్వయం సమృద్ధి పశుపోషకులకు న్యాయమైన ఆదాయం,మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.డైరీ స్థాపన ద్వారా సహకార సంఘాలు ఏర్పాటు,శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేసుకోవడం విలువైన ప్రభుత్వ భూమిని దామరలో 10 ఎకరాలు కేటాయింపచేసుకోవడం వంటి దశలను పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు.రాష్ట్ర,జిల్లా యంత్రాంగం ముల్కనూరు సహకార డైరీ వారి సహాయ సహకారాలతో పరకాల నియోజకవర్గంలోని 6 మండలాలను కలుపుకొని దామెరలో డైరీ ని స్థాపిస్తున్నట్లు తెలిపారు.మహిళలకు అవకాశం కల్పిస్తే ఏ విధంగా అభివృద్ధి చెందవచ్చునో పాకాల మహిళా బ్యాంక్ నిదర్శనం అన్నారు.మహిళల సహకారం సమిష్టికిస్తూ పరకాల ఇందిరా మహిళా డైరీ ఉన్నత స్థాయిలో ఎదుగుతుందనే నమ్మకం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్లు పెంచాలని తాసిల్దార్ కు కోరిన ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కొంపెల్లి భాస్కర్..



ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట్ట// నర్మెట్ట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మరియు విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో పెన్షన్లు పెంచాలని ధర్నా చేయడం జరిగింది.... ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కొంపెల్లి అంబేద్కర్ మాదిగ గారు పాల్గొని మాట్లాడుతూ...... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ 4000 నుండి రూ 6000/- పెంచుతామని, అలాగే వృద్దులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ 2000/- నుండి రూ 4000/- పెంచుతామని హామీ ఇచ్చారు.ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు.కానీ రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి పదవీ చేపట్టి 22 నెలలు గడిచినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదు.ఇది ఘోరమైన మోసం.ప్రస్తుత పెన్షన్ ఏ విధంగానూ సరిపోవడం లేదు.దీని వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి.ప్రస్తుత పెన్షన్ వల్ల నెల రోజుల పాటు పౌష్టికాహారం తీసుకునే పరిస్థితి కూడా లేదు. కుటుంబ సభ్యుల చేతనే ఎన్నో అవమానాలు ,అవహేళనలు ఎదుర్కొంటున్న వికలాంగులు వృద్దులు వితంతువులు ఇతర పెన్షన్ దారుల యొక్క దీన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుతున్నాం.కనీసం సరియైన తిండి తినడానికి కూడా సరిపోని పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేదని గుర్తు చేస్తున్నాం.ఇప్పటికే చేయూత పెన్షన్లు పెంచాలని " పద్మశ్రీ " మంద కృష్ణ మాదిగ గారి నేతృత్వంలో చేయూత పెన్షన్ దారులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ అడ్లురు లక్ష్మన్ కుమార్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు.కనుక ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్పందించి వికలాంగుల పెన్షన్ రూ 6000/- అలాగే వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4000/- పెంచాలని అలాగే అర్హులైన వారికి నూతన పెన్షన్ మంజూరు చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఇట్టి కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు పండ్ల కృష్ణవంశీ. మా జన సోషలిస్ట్ పార్టీ జాతీయ నాయకులు చుంచు రాజు మాదిగ కంతి చరణ్ కుమార్. వికలాంగులు కాసు కనకయ్య. కొయ్యడ రాజు. ధరావత్ గణేష్. శివరాత్రి రవి. బొట్టు కేతమ్మ. కొంపెల్లి ఈరవ్వ. కొంపెల్లి ప్రవళిక. కళ్యాణం రాజు. ఎమ్మార్పీఎస్ నాయకులు గజ్జలి రాజు. సిరిగిరి నరసయ్య. తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఆర్టీవో నియమ నిబంధనలు పాటించకుంటే కేసులు నమోదు



జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) : ఆర్టీవో నియమ నిబంధనలు పాటించకుంటే కేసులు నమోదు చేయబడతాయని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తా వద్ద పోలీస్ కంట్రోల్ రూం ఏరియాలో ట్రైయిని మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ లు(ఎంవిఐ) సంపత్ గౌడ్, మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఆర్టీవో నియమ నిబంధనలు పాటించకుండా రోడ్డు ఎక్కుతున్న ప్రతి వాహనంపై కేసు నమోదు చేశారు. సోమవారం ఒకే రోజు 8 కేసులు నమోదయ్యాయి. వారి వెంట కానిస్టేబుల్స్ వెంకటేష్ సమ్మదు, హోంగార్డ్ పాల్గొన్నారు.

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) : స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్ లో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్షా లోమ్, లతో కలిసి సంబంధిత విభాగాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్య సమాజం కోసం సంరక్షణ సేవల ద్వారా మహిళలు, పిల్లలకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమాన్ని ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ఏఏఎం/పిహెచ్సి/సిహెచ్సి/ జిజిహెచ్ లలోజరుగుతుందని, ఇందులో భాగంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ కొరకు ప్రత్యేక వైద్య నిపుణుల చేత స్త్రీ సంబధిత, జనరల్ మెడిసిను, చర్మ , కంటి , దంత, చెవి, గొంతు, నాలుక సంబధిత మొదలగు సేవలు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభిస్తారని అందులో భాగంగా మెగా ఆరోగ్య శిభిరం ఎంసిహెచ్, చంపక్ హిల్స్ లో ఈనెల 17వ తేదీన ఉదయం 10గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు కొనసాగుతుందని, జిల్లాలోని మహిళలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోని ఆరోగ్య సేవలు పొందాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోలు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డిఆర్డీఓ వసంత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సేవా పక్షం మండల కార్యశాల

**మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్.**

నల్లబెల్లి/ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి ): బీజేపీ రాష్ట్ర నాయకత్వం, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు సేవా పక్షం కార్యశాల నల్లబెల్లి మండల పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సేవా పక్షం అభియాన్ మండల కన్వీనర్ ఈర్ల నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం నుంచి అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి వరకు జరగనున్న 15రోజుల సేవా కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో చేపడుతూ సమాజ సేవను ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం ప్రస్తుత ప్రభుత్వానికి లేదని విమర్శించారు. యూరియాను బ్లాక్ మార్కెట్కు మళ్లించి రైతులను మోసం చేస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులలో మూడు వేల కోట్లకు పైగా నిధులు వృధాగా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేక భావన నెలకొన్నందువల్లనే ప్రభుత్వం ఎన్నికలకు వెనుకాడుతోందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఓడించేలా సిద్ధమయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి, వల్లే పర్వతాలు, మండల ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్, మండల కార్యదర్శి మర్రి నాగరాజు, సేవా పక్షం కో-కన్వీనర్లు మురికి మనోహర్, తిమ్మాపురం శివ, సీనియర్ నాయకులు నాగిరెడ్డి రాజిరెడ్డి, మండల నాయకులు ములుక రాజేష్, గుగులోతు రాందాన్, నాగపూరి సాగర్, ఓదెల అశోక్, దేవేందర్, రాపర్తి అనిల్, కొడగాని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బడికె ఇందిర ఆధ్వర్యంలో అఖిలభారత మహిళా కాంగ్రెస్ 41వ వ్యవస్థాపక దినోత్సవం



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :**
అఖిలభారత మహిళా కాంగ్రెస్ 41వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆల్ ఇండియా మహిళా అధ్యక్షురాలు అల్కలంబ, రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు ల ఆదేశాల మేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర ఆధ్వర్యంలో సోమవారం 41వ మహిళా కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాన్ని రాజరాజేశ్వరి వృద్ధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ నేతలు ఆశ్రమంలో ఉన్న వృద్ధులందరికీ పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగినది. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర మాట్లాడుతూ 1952లో మహిళా సెల్ ఏర్పడినదని, 1983లో ముంబాయి ఏఐసీసీ సమావేశంలో పూర్తిస్థాయి స్వతంత్ర సంస్థ హోదా ఇవ్వాలని తీర్మానం జరిగినదని, ఆ నిర్ణయాన్ని అమలు చేస్తూ 1984 సెప్టెంబర్ 15న బెంగళూరులో జాతీయ మహాసభ జరిగినదని, ఈ సభను ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ముగింపు ప్రసంగం చేశారని, మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని, మహిళా శక్తి పెట్రోల్ బంకులు, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, బస్సు ఓనర్లుగా, మహిళా క్యాంటీన్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు మంచి ప్రాధాన్యం కల్పిస్తున్నారని, మహిళలందరూ కలిసికట్టుగా పనిచేసి రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పిన్నింటి కావ్య శ్రీరెడ్డి, బి రెడ్డి శ్రీలత రెడ్డి, స్టేట్ సెక్రటరీ వంగాల కళ్యాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు మున్ని బేగం, జనగామ టౌన్ అధ్యక్షులు జిల్లా జనరల్ సెక్రెటరీ వంగాల మల్లారెడ్డి, టౌన్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మహిళా టౌన్ అధ్యక్షురాలు శ్రీలత, టౌన్ ఉపాధ్యక్షురాలు అండాలు, యూత్ కాంగ్రెస్ మండల బూత్ కమిటీ మెంబర్స్ అనిత, నవనీత, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ కువినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి , వీహెచ్పీఎస్ నాయకులు**



**రాయపర్తి సెప్టెంబర్ 15** ప్రజాజ్యోతిఃవరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడుపద్మశ్రీఅవార్డు గహీతమందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమ వారం రాయపర్తి మండల కేంద్రంలోని వి హెచ్ పి ఎస్ జాటోతో శ్రీధర్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర నిరసన వ్యక్తం చేస్తూ మెమోరండం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ,వికలాంగుల పెన్షన్ పెంచాలని, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, వీహెచ్పీఎస్, ఆధ్వర్యంలో ఎమ్మార్వో శ్రీనివాస్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐతరాజు మాదిగ మరియు ఎం ఎస్ పి మండల అధ్యక్షులు వశపక కుమార్ మాదిగ పాల్గొనడం జరిగింది. విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు జాటో శ్రీధర్, చిర్ర సమ్మయ్య ,అయిత రాములు, ఎల్లయ్య ,భాస్కర్ ,ముత్తయ్య కొమురయ్య యాకమ్మ ,సులోచన ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆచారాలు దెబ్బతినకుండా గుడి ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తాం

**- యుద్ధ ప్రాతిపదికన గుడి నిర్మాణం**

**- అమ్మవార్ల చరిత్ర తెలిసేలా చర్యలు తీసుకుంటాం**

**- పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ,పగిడిద్దరాజు, గోవిందరాజుల ఆచారాలు దెబ్బతినకుండా అమ్మవార్ల గద్దెలను సుందరంగా తీర్చిదిద్దుతామని,యుద్ధ ప్రాతిపదిక పై గుడినిర్మాణ ఏర్పాట్లు చేసి భక్తులకు అందుబాటులో తేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్కఅన్నారు.గిరిజనుల ఆచారాలు సాంప్రదాయాలు పూజార్ల అభిప్రాయం మేరకే నూతన గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని మంత్రి స్పష్టం చేశారు. సోమవారం తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణంలో గిరిజన పూజారులు, ఆర్కిటిక్,దేవాదాయ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ శబరీష్, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావులతో కలిసి మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ..దేశం లోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుందిన సమ్మక్క సారలమ్మ జాతరలో సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని,గుడి ప్రాంగణాన్ని మార్పులు చేర్పులు చేయడంలో గత కొద్దిరోజులు పూజారులతో సమావేశమవుతున్నామని అన్నారు.సమ్మక్కసారలమ్మ పగిడిద్దరాజు,గోవిందరాజు గోత్రాల ప్రకారం గుడినిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని, దీనిపై గతంలోనే సిఎం సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు.ఆ సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని డబ్బులు ఖర్చయినా వెయ్యి సంవత్సరాలు పాటు నిలిచిపోయేలా నిర్మాణ ఏర్పాట్లు జరగాలని ఆదేశించారని,గుడి గొప్ప తనంతోపాటు భక్తుల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారని తెలిపారు.చిన్న గద్దెల మార్పిడి వలన అపచారం జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని,ఆయా పూజారుల అభిప్రాయం మేరకు పనులు కొనసాగుతాయని గద్దెల ప్రాంతాన్ని 20 ఫీట్ల వెడల్పుతో 80 ఫీట్ల పొడుగుతో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.సమ్మక్క



సారలమ్మపై అపారమైన నమ్మకం ఉన్న సిఎం రేవంత్ రెడ్డి మాప్రభుత్వం అధికారం రావడానికి పాదయాత్ర అమ్మవారి సన్నిధి నుండే ప్రారంభించారని,తల్లుల దీవెనల కోసం జాతరకు ముందు జాతరసమయంలో అమ్మవార్ల ఆశీస్సుల కోసం మేడారం రానున్నారని అన్నారు.రానున్న మేడారం మహాజాతర సందర్భంగా భక్తులు అవలీలంగా తల్లులు దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేయబోతున్నామని,భక్తుల విశ్వాసం దెబ్బతినకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వనదేవతల చరిత్ర ఏడు వందల రూపాలను పూజారులు గుర్తించి ప్రతిపాదించి పరిశీలించి గుడి చుట్టూ ఏర్పాటు చేయబోతున్నామని, నూతన గుడి నిర్మాణం భక్తులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.యజ్ఞం కంటే ఎక్కువగా నిర్మాణ పనులు చేపట్టడమే కాకుండా భక్తుల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా పూజార్ల సంఘం అద్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు మాట్లాడుతూ గుడినిర్మాణం చేస్తామని పాలకులు హామీ ఇవ్వడంతోనే తాము అనుమతి ఇస్తున్నామని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిర్మాణపనులు పూర్తి చేయడానికి సహకరిస్తామని అన్నారు. నూతన గుడి నిర్మాణం ఏర్పాట్లపై పలు సంఘాల నాయకుల ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్,ఈఓ వీర స్వామి,గిరిజన పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వికలాంగుల పింఛన్ల పెంపు కై ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

**వికలాంగుల వృద్ధుల పెన్షన్ పెంపు డిమాండ్ కోరుతూ వినతి పత్రం అందజేత.**






**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి సెప్టెంపర్ 15ః**
రాష్ట్ర ప్రభుత్వం మోనూ పేస్టులో ఇచ్చిన పింఛన్ల పెంపును వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం జరిగిన సందర్భంగా గోరికొత్తపల్లి మండలంలో డిమాండ్లతో కూడిన పది పత్రాలను అందజేశారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన తాసిల్దార్ ముట్టడి కార్యక్రమంలో గోరికొత్తపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల పార్టీ అధ్యక్షులు బట్టు శ్రీనివాస్,ఈర్ల రాంబాబు తో వికలాంగులు వృద్ధులు ఆసరా పెన్షన్లు లబ్ధిదారులు భారీ ర్యాలీ చేపట్టారు.ర్యాలీ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వికలాంగుల పింఛన్లు 6000,ఆసరా పింఛన్లు 4000 పెంపు ను అమలు చేయాలంటూ నినాదాలతో హోరు ఎత్తించారు.ఈ సందర్భంగా బట్టు శీను,రాంబాబు మాట్లాడుతూ,ఎన్నికల ముందు పెన్షన్ల పెంపు మెనూ పేస్ట్ లో ఆసరా పింఛన్ల పెంపు ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని,22 నెలల నుంచి పెంచకపోవడం విచారకరమని,లేని యెడల పెద్ద ఎత్తున ఆసరా పింఛన్ల లబ్ధిదారులతో కలిసి రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పమని వారు హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ చేపట్టిన ముట్టడి కార్యక్రమాన్ని తెలుసుకున్న ఎస్సై దివ్య పోలీసులు ముందు జాగ్రత్తగా తాసిల్దార్ కార్యాలయం వద్ద పహారా నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ అధ్యక్షులు బట్టు శీను ఈర్ల రాంబాబు లతో పాటు వికలాంగుల మండల అధ్యక్షులు వీరగంటి సమ్మయ్య, బెల్లంపల్లి సురేష్ మాదిగ వికలాంగులు వృద్ధులతో కలిసి పింఛన్ల పెంపు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు,వినతి పత్రాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని అధికారులను వారు కోరారు.

# అంగన్వాడీ టీచర్లకు పోషణాభియాన్ శిక్షణ.




**నల్లబెల్లి/ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ):**
నల్లబెల్లి మండల సమావేశ హాలులో, నల్లబెల్లి .దుగ్గొండి మండలాల అంగన్వాడీ టీచర్లకు పోషణాభియాన్ శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణను సమీక్షించడానికి సీడీపీఓ.మధురిమ హాజరై ప్రసంగిస్తూ, ప్రతి అంశాన్ని శ్రద్ధగా నేర్చుకుని పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.పోషణా మాసం కార్యక్రమాలలో అన్ని శాఖలతో కలిసి పనిచేస్తూ, గ్రామస్థాయిలో లోప పోషణ లేకుండా కృషి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్‌లు అరుణ, జయరాణి, పోషణాభియాన్ ప్రతినిధి శ్రీలతతో పాటు మండలాల గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి మృతి

**నెక్కొండ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**నెక్కొండ: నరసింహుల పేట మండలం జయపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి కొర్ర వెంకట్రామ్ (55) రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషాద ఘటన సోమవారం సాయంత్రం 4:45 గంటల సమయంలో రక్మి తండా శివారులో జరిగింది. వెంకట్రామ్ తన విధులను ముగించుకుని యాక్టివా ద్విచక్ర వాహనంపై నెక్కొండలోని తన ఇంటికి తిరిగి వస్తుండగా, ఎదురుగా అతివేగంగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం (పల్సర్) ఢీకొంది. రామనబోయిన శివ శంకర వరప్రసాద్ నడుపుతున్న ఆ వాహనం ఆజాగ్రత్తగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.ఈ ప్రమాదంలో వెంకట్రామ్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు కొర్ర వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



## రఘునాథపల్లి మండలం లోని వెల్ది మోడల్ స్కూల్ విద్యార్థికి కరాటేలో గోల్డ్ మెడల్

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి):**
సెప్టెంబర్ 14 వ తారీకు ఆదివారం రోజున హైదరాబాద్ నగరంలో ఐకిడో కరాటే వారు నిర్వహించిన కరాటే ఛాంపియన్ షిప్ లో వెల్ది మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థి సిద్ధార్థ గౌతమ్ కు బ్రౌన్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ లభించింది. ఈ విద్యార్థి గత నాలుగు సంవత్సరంల నుండి స్వార్డ్స్ కాయ్ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా సంస్థలోనీ కోచ్ అనిల్ దగ్గర శిక్షణ పొందుచున్నారు. ఈ సందర్భంగా సిద్ధార్థ గౌతమును వెల్ది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, కట్ట రాజు, మల్లం శ్రీధర్, దారం శ్రీను, మోహన్ రావు, తుమ్మ రవి, రామకృష్ణ స్వామి, వ్యాయమ ఉపాధ్యాయులు రాజయ్య, వాసుదేవ్, బాలరాజు అభినందించినారు. అనంతరం ప్రిన్సిపాల్ గారు విద్యార్థులను ఉద్దేశించి చదువుతోపాటు కరాటే లాంటి విద్యలను నేర్చుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.



# యూరియా కొరత.. రైతన్నకు ఊపిరాడడం లేదు

### వర్షాకాలం మొదలైనా... ఎరువు కోసం ఎగబడుతున్న తెలంగాణ రైతులు





**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 15:**
వర్షాకాలం ఊరించే వానలతో తెలంగాణ పొలాలు తడుస్తున్నా, రైతన్న మన్ను పరిమళంలో కాదు-ఎరువు దుకాణం క్యూలో కనిపిస్తున్నాడు.రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో యూరియా ఎరువు కొరత తీవ్రంగా కనిపిస్తోంది.దీంతో విత్తనాలు వేసిన రైతులు ఇప్పుడు తమ పంటల భవిష్యత్తు కోసం ఆందోళనలో పడుతున్నారు.పొలాల్లో విత్తనాలు%ౌ% చేతుల్లో ఖాళీ బస్తాలురైతులు నాటి వేసే పనులు పూర్తిచేస్తే,అగ్నిపరీక్ష మాత్రం ఎరువు కోసం మొదలవుతోంది. ఉమ్మడి రేగొండ మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఉదయం 4 గంటలకు లేచి,దుకాణాల దగ్గర తమ ఆధార్ కార్డు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ లతో సహా కుటుంబం మొత్తం దుకాణాల ముందు గీసిన గీతల మధ్య నిలబడి,ఎప్పటికీ రానీ యూరియా కోసం వేచి చూస్తున్నారు.ఒక్క బస్తా యూరియా అయినా దొరకాలని కోరిక.పంట మొలకెత్తిన పది రోజుల్లో ఎరువు పడకపోతే అది చనిపోయినట్టే.కానీ మా సమస్యల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు అంటూ అన్ని గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యూరియా బస్తా ధర రూ.266,కనీసం బ్లాక్లో కొందామన్న యూరియా బయట వ్యక్తులు ఎవరు అమ్మడం లేదు.రైతు బతుకుకు బాసటగా నిలవాల్సిన యూరియా,కొరత కారణంగా రైతు ప్రాణాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయి.మార్కెట్‌లో ఎవరితో మాట్లాడినా చెప్పేది ఒకటే ం 'స్టాక్ లేదు',కొరత వెనుక కారణాలు ఏమిటి?వాస్తవానికి యూరియా కొరత తెలంగాణకు మాత్రమే పరిమితం కాదు.దేశవ్యాప్తంగా యూరియా ఉత్పత్తిలో ఆటంకాలు,సరఫరా సమస్యలు,రవాణా ఆలస్యం,మరియు అకస్మాత్తుగా వర్షపాతం వల్ల డిమాండ్ పెరగడం వంటి అంశాలు దీని వెనుక ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం కేటాయించిన కోటా సరిపోక,రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోట మొత్తంలో ఆలస్యం ఏర్పడిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.ప్రభుత్వ స్పందన %-% హామీలే గానీ సహాయం ఎప్పుడొస్తుందో?వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు మాట్లాడుతూ %-% "ఇది తాత్కాలిక సమస్య మాత్రమే.దేశస్థాయిలో సరఫరా నిబంధనల వల్ల కొంత ఆలస్యం జరుగుతోంది.త్వరలోనే కొత్త స్టాక్ వస్తుంది.అవసరమైతే గ్రామ స్థాయిలో ప్రత్యేక పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం"అని వెల్లడించారు.అయితే గ్రామీణ స్థాయిలో రైతులు మాత్రం ఈ హామీలపై విశ్వాసం లేక తలలు పట్టుకుంటున్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి యూరియా స్టాక్ సరఫరా వేగవంతం చేయాలి,ప్రత్యక్ష పంపిణీకి బదులుగా డిజిటల్ టోకెన్ పద్ధతిలో యూరియా గ్రామ గ్రామాలలో పంచాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వం కూడా రైతులకుప్రత్యామ్నాయ ఎరువులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,నానో యూరియా యొక్క ఆవశ్యకతను ఇలాంటి సందర్భాలలో ప్రతి రైతుకు అర్థమయ్యేలా గ్రామ గ్రామలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించాలి.యూరియా అందక పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం హామీ ప్రభుత్వం ఇవ్వాలని రైతులు కోరారు.తెలంగాణ రైతు మట్టిని నమ్ముకున్నవాడు.కానీ ఇప్పుడు అదే మట్టి తడుస్తున్నా,రైతు హృదయం మాత్రం ఎండిపోతోంది ం ఎందుకంటే పంట రక్షణకు అవసరమైన యూరియా ఎరువు చేతుల్లో లేదు.ఈ పరిస్థితిలో ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవడం తప్పనిసరి. లేకపోతే,వేల ఎకరాల్లో పంటలు చనిపోతాయి,లక్షలాది కుటుంబాలు అప్పుల ఊబిలో పడతాయి.లిరైతు అడిగేది పెద్దది కాదు ం 'నాకు యూరియా కావాలి%ౌ% నా పంట బతకాలి!'లి %-% ఈ ఓపికను వదలకుండా,ప్రభుత్వ యంత్రాంగం స్పందించాలి.

# నల్లబెల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ముట్టడి



**నల్లబెల్లి /సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల తాసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం విహెచ్పీఎస్, ఎంఆర్పీఎస్ చేయూత పెన్షనుదారుల ఆధ్వర్యంలో ముట్టడి చేశారు. ఈ కార్యక్రమం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టబడింది.

ఈ సందర్భంగా నల్లబెల్లి మండల ఇంచార్జ్, జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మయ్య మాదిగ మాట్లాడుతూ, "పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ మొత్తాన్ని పెంచుతామని హామీ ఇచ్చి వృద్ధులు, వితంతులు, వికలాంగులు, చేయూత పింఛనుదారుల నుండి ఓట్లు సాధించారు. కానీ 22 నెలలు గడచినా ఇప్పటివరకు పెన్షన్ పెంపు జరగలేదు. ఇది పింఛన్ దారుల పై మోసం చేసినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు తహసిల్దార్ కార్యాలయానికి వినతిపత్రం అందజేయగా, ఈనెల 20వ తేదీన మండలంలోని ప్రతి గ్రామపంచాయతి కార్యదర్శులకు వినతిపత్రాలు ఇస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెన్షన్లు పెంచాలని, లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పరికి రత్నం మాదిగ, విహెచ్పీఎస్ విజయ్ కుమార్ మాదిగ, దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య. పోలేపాక అరుణ్, మామిడిపెల్లి భాస్కర్‌తో పాటు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీతా నేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే యశస్విని

**దేవరుప్పుల సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి):-**
దేవరుప్పుల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 42 మంది లబ్ధిదారులకు రూ.42,04,872 కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.10,05,500 చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆడేపు ఆండాలు, ఎంపిడిఓ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, జిల్లా విజయ డైరీ చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భోగాల




మాలతీ రెడ్డి, ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లా సుధీర్ రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు

**రాజకీయ ఉనికి నీ కాపాడుకోవడానికే ఎర్రబెల్లి ఎత్తుగడలు**

**ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే విజయం : మండలం కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య**

**రాయపర్తి సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్య లను ఖండిస్తూ మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగామండల ఏస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర మలయ్య.మండల సీనియర్ నాయకులు బద్ధం రంగా రేడ్డి మండల నాయకుడు గారే బిక్షపతి లు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని,తమ పార్టీ నాయకుడు బిల్ల సుధీర్ రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని , బేశరతుగా బహిరంగ క్షమాపణలుచెప్పాలని,హెచ్చరించారు,పార్టీ లకు అతీతంగా ప్రజాసేవ చేసే నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి అనీ,దేశవ్యాప్తంగా ఉన్న యూరియా కొరతను రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాడుకుంటున్నారని,రైతు సంక్షేమంపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



అందిస్తున్న పథకాలపై ప్రజల్లో విశేష స్పందన లభిస్తుందని, ఎలాంటి అవకతవకలు లేకుండా నిజమైన లబ్ధిదారులకే, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో...కిషన్ నాయక్,దేదావత్ రామ నాయక్, గుగులోత్ యాకుబ్,నేతవత్ వీరు నాయక్,చందు మల్లయ్య, మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన అధికార పార్టీ నాయకులు

**- ప్రభుత్వ భూమిని తక్షణమే అధికారులు స్వాధీనం చేసుకోవాలని**

**- బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి**

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్15ః**
గణపురం మండల తహసీల్దార్ కి చెల్పూర్ శివారులోని రామసముద్రం చెరువు ప్రభుత్వ క్రీడా ప్రాంగణానికి ఆనుకొని ఉన్న చేల్పూర్ పెద్దాపూర్ ప్రధాన రహదారికి ఉన్న సుమారు ఒక ఎకరం భూమిని చేల్పూర్ లో షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తూ అధికార పార్టీ నాయకుడు, ఒక దళిత కుటుంబానికి చెందిన వ్యక్తిని ముందు వేసుకొని తన పేరు మీదనే ఉన్నదని సృష్టించి ప్లాట్లు చేసి అమ్మడం జరుగుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం కూడా జరుగుతున్నవి, ఇట్టి విషయమై కొంతమంది దళిత కుటుంబాలు వెళ్లి తేదీ 21-04- 2025 రోజుల జిల్లా కలెక్టర్, ఆర్డిఓ మరియు పంచాయతీ కార్యదర్శి కూడా వినతి పత్రాలు ఇచ్చి అట్టి భూమిని పేదలకు పంచాలని కోరడం జరిగింది.తద్వారా రెవెన్యూ అధికారులు వచ్చి ఇది ప్రభుత్వ భూమి అని నిర్ధారణ చేసి అక్రమ కట్టడాలను జెసిబి తో కూల్చే సమయంలో రెవెన్యూ అధికారులకు అధికార పార్టీ నాయకుల నుండి ఫోన్ రావడం ద్వారా తిరిగి వెనక్కి వెళ్లడం జరిగింది.. మళ్లీ అక్కడ కొత్త కట్టడాలను నిర్మిస్తూ ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా చేసి అమ్ముతున్న కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం జరుగుతుంది. సుమారు రెండు మూడు కోట్ల విలువ చేసే అట్టి ప్రభుత్వ భూమిని అధికారులు తక్షణమే తమ ఆధీనం తీసుకొని వాటిని పేద ప్రజలకు లేదా ప్రజా అవసరాలకు వినియోగించాలని సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గణపురం తహసిల్దార్ బి ఆర్ ఎస్ నాయకులు వినతి పత్రం



అందజేయడం జరిగింది.. అనంతరం తహసిల్దార్ గారు మూడు నాలుగు రోజులలో ఈ సమస్యను పరిష్కరిస్తామని మా దృష్టి కూడా రావడం జరిగిందని తెలియజేశారు. అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లోనై ఈ ప్రభుత్వ భూమిని షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న వారికి కట్టజెప్పడానికి చూస్తే బీఆర్ఎస్ పార్టీ తరపున భారీ ఎత్తున ధర్నా చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, మాజీ సోసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గణపురం మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, కర్కపల్లి మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్,నాయకులు బైరాగాని కుమారస్వామి గౌడ్, దాసరి రవీందర్, పిన్నింటి శ్రీనివాసరావు, పల్లె బోయిన సదయ్య,గాజర్ల చింటూ గౌడ్,హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రజా ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యం

**ప్రతీ విద్యార్థి ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలి**


**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్15 :**
విద్యాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యతనిస్తుందని, ప్రతీ ఒక్క విద్యార్థి ఆత్మవిశ్వాసంతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య వారి మొదటి నెల వేతనం నుండి వంద మంది విద్యార్థులకు యూనిఫాం పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులు సమానత్వంతో విద్యను అభ్యసించేలా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా మారేందుకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ, పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి కూడా వేగంగా జరుగుతుందన్నారు. విద్య ద్వారా మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. తొమ్మిదవ తరగతి విద్యార్థి మోరె జగదీశ్వర్ భరతనాట్యం లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా, అతన్ని ఎమ్మెల్యే అభినందించారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొంది మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**మహాముత్తారం,సెప్టెంబర్ 15. ప్రజాజ్యోతిః**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000/- మరియు చేయుత పెన్షన్ దారులకు 4000/- వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వికలాంగులకు 6000 మరియు వృద్ధులకు,వితంతువులకు,ఒంటరిమహిళలకు,చేనేత కార్మికులకు,బీడీ,గీత కార్మికులకు 4000 మరియు కండరాల క్షీణత 15000/- పెన్షన్ పెంచాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 /-నుండి 6000,/-మరియు చేయూత పెన్షన్ దారులకు 2000/- నుండి 4000 /-ఇస్తానని ఎన్నికలో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం లోకి వచ్చి 21 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని విమర్శించారు.మండలంలోని వృద్ధులు వితంతులు వికలాంగులతో కలిసి తహసీల్దార్ శ్రీనివాసుకు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మారపాక లచ్చయ్య మండల అధ్యక్షులు పంగ రాజయ్య మండల ఉపాధ్యక్షుడు పుల్యాల తిరుపతి గ్రామ అధ్యక్షులు తాళ్లపెల్లి రాజయ్యమండల ప్రధాన కార్యదర్శి పంగ చందు ఎమ్మెస్పి మండలాధ్యక్షులు పుల్యాల రాజయ్య మండల ప్రధాన కార్యదర్శి మంద శ్రీను మాజీ మండల అధ్యక్షుడు పంగ రమేష్, పంగ దేవేందర్ పంగ శ్రీను మరియు వృద్దులు వితంతువులు, ఒంటరి మహిళలు,వికలాంగులు తధితులు పాల్గొన్నారు.



# దొంగల ముఠా అరెస్ట్

- పగలంతా గస్తీ రాత్రులు చోరీలు
- జ్యూడిషల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలింపు
- కాటారం డీఎస్పీ సూర్యనారాయణ



**మహాముత్తారం,సెప్టెంబర్ 15. ప్రజాజ్యోతి:** జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడిన ముఠాను అరెస్టు చేసి చేసినట్లు కాటారం డీఎస్పీ సూర్యనారాయణ తెలిపారు.సోమవారం ఆయనఅడవిముత్తారంపోలీస్‌స్టేషన్‌లోవివరాలువెల్లడించారు.మండలంలో వరసగా దొంగతనాలు జరుగుతున్న క్రమంలో అడవి ముత్తారం ఎస్సై పి మహేందర్ కుమార్ మరియు వారి సిబ్బంది రాత్రిపూట గస్తీ నిర్వహిస్తుండగా సోమవారం ఉదయం 3 గంటల సమయంలో ఒక ఆటోలో నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తూ ఉండగా యమనపల్లి వైన్స్ వద్ద పట్టుకొని విచారించగా వారు కాటారం మండలం దేవరాంపల్లి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు చిగురు సంతోష్ (37) బుర్రకుంట ప్రకాష్ (34) జై నేని రమేష్ అలియాస్ నరేష్(36) షేక్ కుద్రత్ (31) వృత్తి ఆటో డ్రైవర్ పట్టుకొని వారిని లోతుగా విచారించగా వీరు గత సంవత్సరం కాలంగా ఒక ముఠాగా ఏర్పడి వారి గ్రామానికి చుట్టుపక్కల ఉన్న మండలాలలో మారుమూల గ్రామాలకు కుద్రత్ కు చెందిన ఆటోలో పగటిపూట రెక్కి నిర్వహించి రాత్రిపూట వెళ్లి దొంగతనాలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని తెలిపారు.ఇలా దొంగతనాలు చేయడం వలన వచ్చిన డబ్బుతో జల్సాలు చేయడం అలవాటుగా చేసుకున్నారు.దీనిలో భాగంగా కాటారం మండలంలో మూడు ట్రాన్స్ఫార్మర్లను మలహర్ మండలంలో రెండు ట్రాన్స్ఫార్మర్లను పలిమేలలో ఒక ట్రాన్స్ఫార్మర్ అడవిముత్తారంలో ఒక ట్రాన్స్ఫార్మర్ మొత్తం 7 ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి దాని నుండి కాపర్ వైర్ ను దొంగలించారు.అడవిముత్తారం మండలంలో రోడ్డుపై ఉన్న ఎడ్ల బండి ఐరన్ గిరకలను ట్రాక్టర్ బ్యాటరీని మంథని మండలంలోని అరేందలో ఒక పవర్ టిల్లర్ ని దొంగిలించారని అన్నారు.నిందితులను సోమవారం అరెస్టు చేసి వారి నుండి కొంత కాపర్ వైరును, పవర్ టిల్లర్ ను ట్రాక్టర్ బ్యాటరీని ఎడ్ల బండి రెండు ఐరన్ గిరకలను స్వాధీన పరుచుకొని జ్యూడిషల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు డీఎస్పీ సూర్యనారాయణ వెల్లడించారు.దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్ మరియు వారి సిబ్బందిని కాటారం డిఎస్పి ఏ సూర్యనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. ఈసమావేశంలో కాటారం సిఐ నాగార్జున రావు అడవి ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సహచర ఉద్యోగి ఏలేటి సోమిరెడ్డికి ఘన నివాళి

**నల్లబెల్లి /సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ):** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఏలేటి సోమిరెడ్డి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు. మృతుడి స్మరణార్థం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పసరగొండ రవి, ఇతర ఉద్యోగులు ఏలేటి సోమిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరంరెండునిమిషాలుమౌనంపాటించారు.కార్యక్రమంల ో సీనియర్ అసిస్టెంట్ శారదమ్మ, జూనియర్ అసిస్టెంట్లు శైలజ, పరంజ్యోతి, టైపిస్ట్ గంగాధర్, కంప్యూటర్ ఆపరేటర్లు రఘువరన్, రజనీకాంత్, అఫ్రోజ్, మనీ, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రీయ పోషణ్ మాహ్ 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రీయ పోషణ్ మాహ్ 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈ సెప్టెంబర్ మాసం మొత్తం చేపట్టే రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, సీడీపీఓలకు రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యకమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సెప్టెంబర్ 17వ తేది నుంచి అక్టోబర్ 16 వరకు రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోషణ్ మాహ్ ప్రాముఖ్యతపై 6 థీముల పై పనిచేయాలని, ముఖ్యంగా పిల్లలు ఉబకాయం, అంగన్వాడి సెంటర్లలో ఈసీసీఈ, పోషన్ బి పడాయి బి, చిన్నపిల్లలకి ఆహార పద్ధతులు నిర్వహించడం, మగవారు అనుబంధ ఆహార తయారీపై వంటల పోటీలు నిర్వహించడం, అంగన్వాడి సెంటర్లకు వచ్చే పిల్లలకు అపార్ అపార్ ఐడి, అబ ఐడి డిజిటలైజేషన్ చేయడం, స్వదేశీ బొమ్మల తయారీ స్థానిక వంటలు స్వయంగా తయారు చేయడానికి ప్రోత్సహించడం వంటివి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. వీటిపై సెప్టెంబర్ 17వ తేది నుంచి అక్టోబర్ 16 వరకు వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ముందుగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, అంగన్వాడీ చిన్నారుల బరువు, ఎత్తు కొలతల నివేదిక, చిన్నారులచే కథలు చెప్పుట, 0-5 ఏళ్ల పిల్లల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి, తక్కువ బరువు ఉన్న పిల్లలను ఆర్బీఎస్కే బృందాలు గుర్తించాలని ఆదేశించారు. ఆశాలు, ఏఎన్ఎంలు తక్కువ బరువు ఉన్న చిన్నారుల ఇళ్లను సందర్శించి, పిల్లల తల్లిదండ్రులకు తాగునీరు, చేతుల శుభ్రత, శానిటేషన్, న్యూట్రిషన్ పై అవగాహన కల్పించాలన్నారు. పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించాలని, రక్తహీనత పై మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యలక్ష్మి కింద బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని, వంటల పోటీలు, న్యూట్రీ గర్డెన్లను ఏర్పాటు చేయాలని, పిల్లల, మహిళా సంరక్షణపై అవగాహన కల్పించాలన్నారు. సెక్టార్ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమాన్ని వైద్య, విద్యా, ఆర్బీఎస్కే లు, పంచాయతీ కార్యదర్శులు, ఏంపిడిఓ లు, ఎం.పి.ఓ.లు అందరూ కలిసి సమన్వయంతో పని చేసి, మండలంలో, గ్రామాలలో ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం రాష్ట్రీయ పోషణ్ మాహ్ 2025 పోస్టర్ను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ , మెడికల్ ఆఫీసర్ మల్లికార్జున్ , లైన్ డిపార్ట్మెంట్ అధికారులు ,పోషణ్ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ పెంచాలని తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

## విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో వందలాదిగా వికలాంగులు వృద్ధులు వితంతువులు నూతన పింఛన్దారులతో మహాదేవపూర్ తాసిల్దార్ కార్యాలయా%శీ% ముట్టడించారు. ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చాలా దుర్భరమైన జీవితం గడుపుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులతో ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పింఛన్లు పెంచి నూతన పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య మాట్లాడుతూ వికలాంగులు 22 నెలల నుండి మీరు ఇచ్చిన మాట మీద నమ్మకంతో ఇప్పటివరకు ఉన్నామని మా బాధను అర్థం చేసుకోక మమ్ముని ఇబ్బంది పెడుతు అన్ని విధాలుగా అంగవైకల్యం కలిగిన మాతో చెలగాట మాడితే చూస్తూ ఊరుకునేది లేదని ఇప్పటికైనా ప్రభుత్వం పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టి మాట మరచిందని రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అటు సూర్యుడు ఉదయించిన ఇటు సూర్యుడు ఉదయించిన వికలాంగులకు పింఛన్లు పెంచుడే అని మాట ఇచ్చి తప్పిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరిచి మా వికలాంగుల సమస్యను పరిష్కరించాలని లేకపోతే రాబోవు రోజులో గడ్డు పరిస్థితులు ఎదుర్కొనక తప్పదని ఇప్పటికైనా వికలాంగులకు న్యాయం చేసే విధంగా ఉండాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి మా సత్తా చూపించాల్సిన సమయం ఆసన్నమైంది హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ బెగ్లూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కం బాపు, అంబటిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తిరుమల చారి, మరియు ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కొయ్యల భాస్కర్, ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు చింతకుంట సదానందం, ప్రధాన కార్యదర్శి లింగాల సుశాంత్, ఉపాధ్యక్షులు కొలుగూరి శ్రీకాంత్, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించి బియ్యం, నూనె, ఆర్థికసహాయాలను అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారంసూర్య తండా లో బెంచీలను ఏర్పాటుచేసిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్య తండా గ్రామంలోస్థానిక ప్రజలు, పార్టీ నాయకుల వినతి మేరకు గ్రామంలో ప్రధాన చౌరస్తాల వద్ద ప్రజలు కూర్చోడానికి వీలుగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5 బెంచిలున ఏర్పాటు చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అలాగే మండలంలోని మండలంలోని జగన్నాథపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వడ్డేపల్లి మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక క్వింట బియ్యం అందించారు. అలాగేఈ రోజు బెంచిలను వేపించిన వారిలో సూర్య తండా ఎంపీటీసీ పరిది పార్టీ ఇంచార్జి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్ మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న,పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

**పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.**

**చెన్నారావుపేట బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి సాదు నర్సింగరావు.**



చెన్నారావుపేట సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి): పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని బిఆర్ఎస్ పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి సాధు. నర్సింగరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు చెన్నారావుపేట మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న తొమ్మిది వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 22 నెలల నుండి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కళాశాలలకు చెల్లించకపోవడంతో అటు కళాశాలలు నడవలేని పరిస్థితుల్లో అలాగే ఫీజు రియంబర్స్మెంట్ అందక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతుందని నర్సింగరావు ధ్వజమెత్తారు. అందాల పోటీల నిర్వహణకు అందాల భామల కేవలం భోజన ఖర్చుకు అక్షరాల 1 లక్ష రూపాయలు వెచ్చించే ప్రభుత్వం అలాగే హెలికాప్టర్ సహాయం లేకుండా వంద కిలోమీటర్లు కూడా ప్రయాణం చేయలేని మంత్రుల ఖర్చులను భరించే ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయమంటే మాత్రం కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని నర్సింగరావు ఎద్దేవా చేశారు. విద్యార్థులకు కనీసం ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేని ప్రభుత్వం లక్షన్నరకోట్లతో మూసినదిని ప్రక్షాళన చేస్తామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు.విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు రీ ఆంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్ కు పునాది వేయాలని విజ్ఞప్తి చేసారు.

# కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు...చేతల ప్రభుత్వం

**వరంగల్‌బి అన్నారం బస్ సర్వీస్ ను ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**ఎమ్మెల్యేకు అడుగడుగున ఘన స్వాగతం పలికిన తండా వాసులు**

**సూర్య తండాకు బస్సు సౌకర్యం**

**కల్పించడంతో తండావాసులు ఏళ్ల నాటి కల నెరవేరిందని సంబరాలు,**

**పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



రాయ పర్తి సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి: కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పేది లేదని ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రజా ప్రభుత్వమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సూర్యా తండా గ్రామము లో తండా వాసుల కోరిక మేరకు వరంగల్ నుండి సూర్యా తండా మీదుగా అన్నారం వరకు బస్ సర్వీస్ ను టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి తొర్రూరు డిపో మేనేజర్ తో కలిసి తండా వాసుల హర్షధ్వానాల మధ్య ప్రారంభించారు.రవాణా సౌకర్యంతో నెరవేరిన తాండ వాసుల కల – రవాణా సౌకర్యం కలిగిన సూర్య తండా, ఎకే తండా గ్రామ ప్రజలు పెద్దఎత్తున ఎమ్మెల్యే ఘనస్వాగతం పలికిన తండా వాసులు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా కొత్త బస్సు సర్వీస్ ప్రారంభం పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడిఎన్నో దశాబ్దాలుగా రవాణా సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న రాయపర్తి మండలంలోని సూర్య తండా, ఎకి తండా గ్రామ ప్రజల కోరికలు నేడు నెరవేరాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలోబస్సు సర్వీస్ ప్రారంభం కావడంతో ప్రజలు సంభ్రమాశ్చర్యాలలో తేలియాడారు.. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయపర్తి మండలానికి మూడు ముఖ్యమైన పనులు తయారు చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో 15 కోట్ల 50 లక్షలతో గోదాం నిర్మాణం, రాయపర్తి మహిళలకు బస్సు మంజూరు చేయడం రెండు కోట్ల 20 లక్షల రూపాయలతో తండాలలో రోడ్ల నిర్మాణం కి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. తండాల అభివృద్ధి తన లక్ష్యమని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించి సత్తా చాటాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రవాణా సౌకర్యం ఈరోజు వాస్తవం కావడం పట్ల ఆనందంగా ఉందని చెప్పారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, గృహిణులు ఇలా ప్రతి ఒక్కరికీ ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు.తండా గ్రామాల అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తానని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. నా నియోజకవర్గ ప్రజల అభ్యర్థనలే నాకు ప్రాధాన్యం. మీ అవసరాలను తీర్చడం నా ధ్యేయం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.. ప్రజల హర్ష ధ్వానాల మధ్య బస్సు ప్రారంభంనూతన బస్సు సర్వీస్ ప్రారంభం సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందంతో మురిసిపోయారు. చాలా కాలంగా తమకు ఎదురైన రవాణా సమస్యలకు పరిష్కారం దొరకడంతో కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు సులభమవుతుందని సంతోషం వ్యక్తం చేశారు.గ్రామస్తుల కృతజ్ఞతలుఈ కార్యక్రమంలో మాట్లాడిన గ్రామ పెద్దలు %–% మా తండాకు ఎన్నాళ్లుగానో రవాణా సౌకర్యం కోసం ఎదురుచూశాం. ఈరోజు ఆ కల నిజమైంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేసిన కృషి వల్లే ఇది సాధ్యమైంది. ఆమెకు మా గ్రామస్తుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు హమ్యా నాయక్ టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్ల సుధీర్ రెడ్డి, నంగునూరు అశోక్, చెవ్వ కాశీనాథం, సురేందర్ రావు, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎండి నయం , యూత్ కాంగ్రెస్ నాయకులు కళ్యాణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల సంక్షేమమే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



రాయపర్తి సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి: రాయపర్తి మండలంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీకళ్యాణలక్ష్మి%–%షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డిపేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం రాయపర్తి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు 72,08,352/- లక్షల రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి%–%షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం, 34 మంది అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులకు 14,03,500/- లక్షల రూ, సీఎం సహాయనిధి చెక్కులను కూడా అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో మేలు చేస్తున్నాయని, పేదల పెళ్లిళ్లలో ఈ పథకాలు భరోసా కలిగిస్తున్నాయని తెలిపారు.అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఒక అండగా నిలుస్తోందని, ఈ సాయంతో ఎన్నో కుటుంబాలు తిరిగి నిలబడ్డాయని పేర్కొన్నారు. ప్రతి అర్హుడి ఇంటికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నాను. పేద ప్రజల సమస్యలను నా సమస్యలుగా భావించి, ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా శ్రమిస్తాను అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ %–% తమ ఆర్థిక సమస్యల పరిష్కారంలో సహకరించినందుకు ఎమ్మెల్యే కు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# రేపు ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి): రేపు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అర్బన్ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలలో కూడా జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్ని శాఖల అధికారులు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా కలెక్టరేట్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):** ప్రజా ఫిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమర్పించిన వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 166 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 72, జిడబ్ల్యు ఎంసీ 20, గృహ నిర్మాణ శాఖ 11, విద్యా శాఖ 9, డిఆర్డీఓ 7, ఇతర శాఖలకు సంబంధించిన 47 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటి కప్పుడు మానవీయ కోణంలో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబ శివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### డిఎమ్ అండ్ హెచ్ ఓ మధుసూదన్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అధిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వ ం ద ్ న ా ద ్ న్ హెచ్చరించారు. సోమవారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 జిల్లా స్థాయి ్ వ ా ఎ ్ శ ం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం కంపల్సరీ అని రిజిస్ట్రేషన్ సమయంలో పొందుపరిచిన డాక్టర్స్ పారామెడికల్ స్టాఫ్ మాత్రమే సేవలందించాలని ఎవరైనా వెళ్ళిపోయినా, కొత్తగా చేరినచో డాక్టర్లను గాని స్టాఫ్ ను గానీ యాడ్ చేయించుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగునటువంటి ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం మహిళలకు అందించు నటువంటి సేవలకై స్పెషలిస్టులైన డాక్టర్లు తమ సేవలను అందించాలని కోరారు. అల్ట్రా సౌండ్ మిషన్స్ ఉపయోగిస్తున్న హాస్పిటల్స్ విధిగా ఫారం ఎఫ్ ఆన్లైన్ చేయాలని, రిపోర్టును ఆఫీసులో ప్రతినెల మూడో తేదీ లోపు సబ్మిట్ చేయాలని తెలిపారు. లింగ నిర్ధారణ చేయడం నేరమని అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. సి సెక్షన్ ఆడిట్ ఫార్మ్స్ విధిగా ప్రతి నెల మూడో తేదీ లోపు ఆఫీసుకు సబ్మిట్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కోరినటువంటి ఆసుపత్రిలలో 50% రాయితీ వైద్య సేవల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లు మరియు మేనేజ్మెంట్ సిబ్బంది, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి, ఇన్చార్జి డెమో శ్రీదేవి పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాలపై ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష సమావేశం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో ఈనెల 21 నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల సాంప్రదాయ, సంస్కృతికి ప్రతీక అని, పూల పండుగ అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 9 రోజులు జరుగనున్న నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలు తయారు చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారని, బతుకమ్మలు ఆడిన తదుపరి చెరువుల్లో నిమజ్జనం చేస్తారు కాబట్టి గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో బతులమ్మ ఘాట్లు గుర్తించి విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు స్పెషల్ డ్రైవ్ చేపట్టి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధులలో, ప్రధాన కూడళ్లలో వీధిలైట్ల వెలిగేలా చూడాలని తెలిపారు. దసరా ఉత్సవాల ముగింపు రోజైన అక్టోబర్ 2న జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగే వేడుకలకు సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత నిర్వహించాలని డిపిఆర్వో ను ఆదేశించారు. అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజలు దసరా ఉత్సవాలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేయాలని సూచించారు. అక్టోబర్ 2వ తేదీన దసరా ముగింపు వేడుకలకు డా బిఆర్ అంబేద్కర్ మైదానంలో నిర్వహించడం జరుగుతుందని, వీక్షించేందుకు వచ్చే ప్రజలకు కుర్చీలు ఏర్పాటు చేయాలని సింగరేణి అధికారులకు సూచించారు. బతుకమ్మ నిమజ్జన ప్రాంతాలను గుర్తించి రక్షణ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎస్పీ నరేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సింగరేణి ఎస్ ఓ టు జిఎం కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ అభియాన్ పోషణ్ భీ పఢాఈ భీ శిక్షణ తరగతులు



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** నర్సంపేట పట్టణం లోని ఐఎంఎ హాల్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ్ అభియాన్ పోషణ్ భీ పఢాఈ భీ ప్రోగ్రాంలో భాగంగా ఈ కార్యక్రమానికి మూడు రోజుల శిక్షణ తరగతులను ప్రాజెక్ట్ సీడీపీఓ మధురిమ, మండల బాంజీపేట మెడికల్ ఆఫీసర్ అరుణ్ కుమార్, పల్లె దవాఖానా లో మెడికల్ ఆఫీసర్ శ్రావణ్, హెల్త్ సూపర్ వైజర్ రామలింగయ్య పాల్గొని మాట్లాడుతూ ఐసిడిఎస్, హెల్త్ డిపార్ట్మెంట్ల సమిష్టి కృషితో ఆరోగ్య సమాజాన్ని నిర్మిస్తున్నామని, ఇదే స్ఫూర్తి తో ఇలాంటి కార్యక్రమాలలో తమ వంతు పాత్ర కూడా పోషిస్తామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీడీపీఓ మధురిమ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కోసం కృషి చేస్తున్నామని, పోషకాహారంతో పాటు పూర్వ ప్రాథమిక విద్య పిల్లలకు సరళ రీతిలో విద్యాబోధన చేయడం కోసం ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని దీనిని అంగన్వాడీ టీచర్లు సద్వినియోగం చేసుకొని పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమాదేవి, మాధవి, వాసంతి,పోషన్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ అనిత, డివిజన్ కోఆర్డినేటర్ శ్రీలత, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు స్థానిక అంగన్వాడి టీచర్ నల్ల భారతి, ప్రాజెక్ట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొర్రె రాధ, బత్తిని శిరీష,కోశాధికారి పల్లెపాటి రాణి, నర్సంపేట, ఖానాపూర్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రమాదేవి, జ్యోతి, నాగమణి, మల్లికాంబ, సెక్టార్ లీడర్లు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## గుండ్లగడ్డ కిష్టబావి వార్డు సమస్యలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



**జనగామ జిల్లా ప్రతినిధి. సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి ) :** జనగామ జిల్లా కేంద్రంలోని 28వ వార్డ్ గుండ్లగడ్డ కిష్టబావి గ్రీన్ పార్క్ లో పాములు, దోమలు, విష కీటకాలు రావడం, పార్క్ లోపల అంతా బురద, గడ్డివనంతో, చెత్త చెదారాలతో నిండి ఉందని, ఏ అధికారులు పట్టించు కోవటంలేదని వార్డ్ ప్రజలు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి సోమవారం విజ్ఞప్తి చేయగా, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే గ్రీన్ పార్క్ ను సందర్శించి పరిసర ప్రాంతాల్ని పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులకు పది రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కాలనీ వాసులతో ఎమ్మెల్యే మాట్లాడు తూ ఈ పార్కును ఒక అందమైన ప్రదేశంగా చేస్తానని, మహిళ లు వాకింగ్ చేసే విధంగా, పిల్లలు ఆడుకోవడానికి కావలసిన వస్తువులు, పార్క్ లో నీటి వసతికి ట్యాంక్, ఏర్పాటు చేపిస్తారని తెలిపారు. ఏ సమస్య ఉన్న నేనున్నానని హామీ ఇచ్చారు.

# విప్రో మాక్స్‌క్లీన్ నుంచి కొత్త ఆవిష్కరణ, 2 ఇన్ 1 ఫ్లోర్ క్లీనర్ విడుదల




హన్మకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ హౌస్‌కి చెందిన ప్రముఖ బ్రాండ్ మాక్స్‌క్లీన్ తన తాజా ఆవిష్కరణగా మాక్స్‌క్లీన్ 2 ఇన్ 1 ఫ్లోర్ క్లీనర్ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. శాస్త్రీయంగా రూపొందించబడిన ఈ క్రిమిసంహారక ఫ్లోర్ క్లీనర్ గచ్చును శుభ్రం చేయడమే కాకుండా కీటకాలను అడ్డుకునే ప్రత్యేకతను కలిగి ఉంది.క్రొత్త ఉత్పత్తి ఆవిష్కరణను ఆకర్షణీయమైన టీవీసీ క్యాంపెయిన్ ద్వారా ప్రకటించారు. రోజువారీ గృహ సంరక్షణలో శుభ్రత, పరిశుభ్రతను ఒకే దశలో కలపడం ద్వారా వినియోగదారులకు సులభమైన,సమగ్రమైన పరిష్కారాన్ని అందిస్తోంది. భారతీయుల నివాసాల్లో సాధారణంగా ఎదురయ్యే క్రిములు, కీటకాల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా ఈ ఫార్ములా రూపొందించబడింది.సాంప్రదాయకంగా ఫ్లోర్ క్లీనర్లు కేవలం క్రిమిసంహారక లక్షణాలతోనే గుర్తింపు పొందగా, మాక్స్‌క్లీన్ 2 ఇన్ 1 ఫ్లోర్ క్లీనర్‌లో లెమన్‌గ్రాస్, సెడార్‌వుడ్, పైన్ ఆయిల్ వంటి సహజ నూనెలు మిళితమై ఉండడం వలన 99.9 శాతం సూక్ష్మక్రిమి రక్షణతో పాటు చీమలు, ఈగలు వంటి కీటకాలను సమర్థవంతంగా తిప్పికొడుతుంది. అంటురహిత ఫార్ములా, లోతైన శుభ్రపరిచే చర్య, నిమ్మకాయల సువాసన ఇంటిని శుభ్రంగా,తాజాగా ఉంచడంలో దోహదం చేస్తాయి.ఈ ఉత్పత్తి ప్రత్యేకతలను హైలైట్ చేస్తూ రూపొందించిన టీవీసీలో, ఒక మహిళ ఇంటిని శుభ్రం చేస్తున్న సన్నివేశంలో చీమలు, ఈగలు యానిమేటెడ్ పాత్రల రూపంలో దాడి చేయడానికి ప్రయత్నిస్తాయి. కానీ మాక్స్‌క్లీన్ 2 ఇన్ 1 ప్రభావంతో అవి వెనక్కి తగ్గిపోతాయి. ఈ విధంగా బ్రాండ్ సందేశం స్పష్టంగా చేరుస్తూ మాక్స్‌క్లీన్ కేవలం ఫ్లోర్ క్లీనర్ మాత్రమే కాదని, గృహ రక్షణ రేఖగా నిలుస్తుందని చూపించారు.నేటి వినియోగదారులు సౌలభ్యంతో పాటు పూర్తి రక్షణను అందించే ఉత్పత్తులను కోరుకుంటున్నారు. మాక్స్‌క్లీన్ 2ఇన్1 లోతైన శుభ్రతను కీటకాల వికర్షణతో కలిపి సమగ్ర పరిష్కారాన్ని అందిస్తోంది.ఇల్లు సురక్షితంగా,తాజాగా ఉండేలా చేయడం దీని ప్రత్యేకత అన్నారు.మాక్స్‌క్లీన్ 2ఇన్1 ఫ్లోర్ క్లీనర్ ప్రస్తుతం వివిధ ప్యాక్‌లలో దేశవ్యాప్తంగా ప్రధాన రిటైల్ స్టోర్లు, ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో లభిస్తోందన్నారు.విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ బిజినెస్ డెవలప్‌మెంట్ జీఎం ఉషాసిస్ సాహ తెలిపారు.

# అంగన్వాడి టీచర్ల ముందస్తు అరెస్ట్..

**మా డిమాండ్ లు నెరవేరే దాకా ఉద్యమిస్తాం.**

**సెక్టర్ అధ్యక్షులు రమా. మనోహర..**

ఎల్కతుర్తి సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు సెక్టర్ నాయకులు.రమా. మనోహర సరోజన .విజయ మాట్లాడుతూ హన్మకొండలో జరుగుచున్నా.ధర్నా కు వెలుచున్నా అంగన్వాడి టీచర్లను పోలీసులు అరెస్ట్ చేశారని అన్నారు. ప్రభుత్వాలు మారినా మా బతుకులు మారడం లేదని 1973నుండి అంగన్ వాడి టీచర్లు వెట్టి చాకిరి చేస్తూన్నా మని అంగన్వాడి టీచర్లకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేస్తూ ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్న నూతన విద్య విధానం లో భాగంగా ప్రి ప్రైమరీ ని అంగన్వాడి సెంటర్లోనే నిర్వహించాలనీ పలు డిమాండ్ లో భాగంగా సోమవారం రోజున మంత్రుల ఇండ్లను ముట్టడించే కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లను ముందస్తు అరెస్ట్ చేయడం బాధాకరమని అన్నారు మేం కోరుకునేది పనిదగ్గ వేతనము ఇవ్వాలని ప్రభుత్వానికి వెట్టి చాకిరి చేస్తూ చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నామని పనికి తగ్గ వేతనము ఇవ్వాలని కోరుకుంటూ డిమాండ్ చేస్తూన్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందించి నప్పటికీ స్పందన లేదని కనీసం ఉద్యోగ భద్రత కూడా కరువైందని అంగన్వాడి సెంటర్లు ఏర్పడి దాదాపూగా 50 ఏళ్లు గడుస్తున్న చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించే స్థితిలో లేమాని ఫొటో క్యాప్చర్ ఓటర్ లిస్ట్ లాంటి పనుల తో సతమతమవుతూ



అధికారుల వేధింపులతో తట్టుకోలేక కుటుంబ పోషణ కు దూరమౌతున్నమని ఇప్పటికీ రిటైర్మెంట్ బెన్ఫిట్ కూ డా ఆచరణలో లేదని ఈ సందర్భంగా అన్నారు వార మూలో ఒక్క రోజు కూడా సెలవ్ ఉండదని ఆదివారం కూడా పనిచేస్తూ దీనస్థితిలో పనిచేస్తూ నరకయాతన పడుచున్నామని ఈ సంద ర్భంగా మీడియాతో ఆవేదన చెందారు మా డిమాండ్ల సాధన కోసం ఉద్యమాలు చేస్తున్నామని అరెస్టులు జైళ్ళు మాకు కొత్తేమీ కాదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు అయి ఎండ్లు గడిసిన మా బతుకులు మారడం లేదని అన్నారు మా డిమాండ్లను నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించి మంత్రుల ఇండ్లను ముట్టడించి ఉద్యమిస్తామని అన్నారు ముఖ్యమంత్రి మామీద సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని అన్నారు టీఆర్ఎస్ ప్రభుత్వం మాపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ప్రజలు తుంగలో తొక్కారని ఎన్నో ప్రభుత్వాలను చూసి మార్పుమని ఈ సదర్భంగా అన్నారు.మా డిమాండ్లను నెరవేర్చే ధాక ఉద్యమి స్తూనే ఉంటామని ఈసందర్భంగా మీడియాతో వారు హెచ్చరించారు.

## కొత్తపల్లి గ్రామ రెడ్డి సంఘం ఎన్నికలు..

**కృష్ణారెడ్డి అధ్యక్షులుగా నాలుగోసారి ఏకగ్రీవం**

**ఉపాధ్యక్షులుగా కొంగల రామచంద్రారెడ్డి**

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రెడ్డి సంఘం ఎన్నికలు సోమవారం నూతన భవనంలో ఉత్సాహంగా జరిగాయి. గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కొట్టే కృష్ణారెడ్డి నాలుగోసారి ఏకగ్రీవం గా ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా కొంగల రామచంద్రారెడ్డి బాధ్యతలు స్వీకరించగా, పాత కమిటీ సభ్యులు యధాతథంగా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ, సంఘ అభివృద్ధి కోసం అందరి సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అలాగే సభ్యులందరికీ బోనస్ రూపంలో ఒక్కొక్కరికి రూ.2,500 చొప్పున ఈ నెల 17, 18 తేదీలలో పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. సభలో పెద్ద ఎత్తున రెడ్డి సంఘ సభ్యులు పాల్గొని ఎన్నికలను విజయవంతం చేశారు.



# రెడ్డి జాగృతి హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ప్రదీప్ రెడ్డి

**భీమదేవరపల్లి,సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**



హనుమకొండ జిల్లా రెడ్డి జాగృతి నూతన అధ్యక్షులుగా మండలానికి చెందిన మండలానికి చెందిన పెట్టపుర్తి ప్రదీప్ రెడ్డిని నియమించినట్లు రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి సోమవారం నియామక పత్రం అందజేశారు. కాగా ప్రదీప్ రెడ్డి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన పెంటపూర్తి దివాకర్ రెడ్డి మొదటి కుమారుడు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ ఆదేశానుసారము పనిచేస్తూ, జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీ ఏర్పాటుకు తగిన సమయాన్ని కేటాయిస్తూ, రెడ్డి సంక్షేమం కోసం సమస్యల సాధన కోసం క్షేత్రస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు సూచించారు. అనంతరం ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ, రాష్ట్ర కమిటీ సలహాలు, సూచనలు పాటిస్తూ కమిటీ నిర్ణయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రెడ్డి జాగృతి వ్యవస్థాపకులు బుట్టెంగారి మాధవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తహసిల్దార్‌కి వినతి పత్రం

**భీమదేవరపల్లి: సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**



ఆసరా పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట వికలాంగులు, వితంతువులు ధర్నా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు పెంచాలని వృద్ధులు, వితంతువులు, ఒంటరి, మహిళలు, చేనేత, గీత కార్మికులు, బీడీ కార్మికులకు 2000 నుండి 4000 లకి పెంచాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజేష్ కి వినతిపత్రం సమర్పించారు. పక్కన ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను పెంచిందని, కానీ ఇక్కడ అధికారంలోకి వచ్చాక పెన్షన్లు పెంచుతామన్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు పెన్షన్లు పెంచలేదన్నారు. తమ డిమాండ్ల విషయమై గత మూడు నెలల నుంచి మందకృష్ణ మాదిగ తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నార న్నారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఇంతవరకు తమ పెన్షన్లు పెంచే ఊసే ఎత్తడం లేదని వాపోయారు. ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల కుమారస్వామి, తాళ్లపల్లి కుమార్, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు రంగు సంపత్, విహెచ్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి అశోక్, దాసరి రాజు , గొల్లిన రాజయ్య, పెద్ది భిక్షపతి ,సత్యం రాజు రెడ్డి, కనకవ్వ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుదాస్, ప్రవీణ్ రాములు ,ఎల్లయ్య, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్‌లో మోడల్ స్కూల్ విద్యార్థినికి గోల్డ్ మెడల్

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖేలో ఇండియా అస్మిత కిక్ బాక్సింగ్ సిటీ లీగ్ పోటీలు వరంగల్ లోని జి డబ్ల్యూ ఎం సిడోర్ స్టేడియంలో జరిగాయి. ఈ పోటీలో పాల్గొన్న మోడల్ స్కూల్ 7వ తరగతి విద్యార్థిని గొల్లెన శ్రీనిధి సత్తా చాటింది. అండర్ 15 కేటగిరిలో వివిధ జిల్లాల నుండి వచ్చిన వారితో పోటీపడి కిక్ బాక్సింగ్ లో గోల్డ్ మెడల్ సాధించింది. అంతేకాకుండా శ్రీనిధి సౌత్ ఇండియా కిక్ బాక్సింగ్ లీగ్ పోటీలో పాల్గొనేందుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రెహ్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం శ్రీనిధి మరియు కోచ్ సాంబశివని అభినందించారు. వీరితో పాటు శ్రీనిధి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

## ముల్కనూరులో జాగృతి పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం



**భీమదేవరపల్లి , సెప్టెంబర్ 15 ం(ప్రజాజ్యోతి):** మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో సోమవారం జాగృతి పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ రెహమాన్ ముజీప్ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తు పదార్థాలకు బానిస కాకూడదని సూచించారు. గంజాయి అమ్మకం లేదా వినియోగం గుర్తించిన వారు 8712584473 నంబర్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే చదువు ప్రాముఖ్యత, ర్యాగింగ్, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్స్, సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించారు. సైబర్ హెల్ప్‌లైన్ 1930 గురించి కూడా వివరించారు. ఈ సందర్భంగా కళాబృందం సభ్యులు పాడిన పాటలు అందరిని ఆలోచింపజేశాయి. కార్యక్రమం ముగిసిన తర్వాత విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్, ప్రిన్సిపాల్ రెహమాన్ ముజీప్, అధ్యాపక బృందం, కానిస్టేబుల్స్, కళాబృందం ఇన్‌చార్జ్ శ్రీమతి నాగమణి, సభ్యులు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పూల్ సింగ్, %ఎ+ం% శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. కాలేజ్, హై స్కూల్ విద్యార్థులు సహా సుమారు 400 మంది హాజరయ్యారు.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే నాయిని..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. వచ్చేనెల (అక్టోబర్) 16,17,18 తేదీలలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 5 వ ఓపెన్ అండర్ 23 అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కోరారు.ఈ సందర్భంగా అథ్లెటిక్స్ కాంపిటీషన్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, రాష్ట్ర అథ్లెటిక్ చైర్మన్ ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా క్రీడా శాఖ అధికారి అశోక్ , జాయింట్ సెక్రటరీ సారంగం ఉన్నారు.

## రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15,(ప్రజా జ్యోతి)**



సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ను కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల నియోజకవర్గ పరిధిలోరైతులకు యూరియా సరఫరా చేసిన తీరు,సాగుకు సరిపడ యూరియా అందుతున్న తీరుపై సమీక్షించారు.ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గం లో రైతు సాగుకు రైతులకు సరిపడా యూరియా అందేలా, రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు.

# పెన్షన్ హామీలను వెంటనే నెరవేర్చాలి

**శాయంపేట సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన పెన్షన్ హామీలను వెంటనే అమలు చేయాలని సోమవారం వికలాంగుల, వితంతు, వృద్ధప్య, గీత, చేనేత,పెన్షన్ అప్లై చేసుకున్న లబ్ధిదారులకు పెన్షన్ పెంచి ఇవ్వాలని డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ సత్యనారాయణ కి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6 వేలకు వృద్ధుల పెన్షన్ రెండువేల నుండి 4 వేలకు పెంచి ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పెన్షన్ పెంచి ఇవ్వలేదంటూ మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల అధ్యక్షుడు మామిడి కుమార్ స్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అరకిల దేవయ్య మాదిగ మండల అధ్యక్షులు తుడుం




వెంకటేష్ మాదిగ ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు మామిడి భాస్కర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మారేపల్లి చిరంజీవి మాదిగ ఎన్ పి ఆర్ డి ఇండియా జిల్లా కార్యదర్శి ఎర్ర తిరుపతిరెడ్డి ఏ శ్రీనివాస్ రెడ్డి జలుగూరి మహేష్ సామల భాస్కర్ గన్నారం సుజిత్ మాదిగ, రాజయ్య, సమ్మయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి

### - శ్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేయాలి : గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు

**శాయంపేట సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :** మండలంలోని మైలారం గ్రామంలో దూదిపాల బుచ్చిరెడ్డి అనే వ్యక్తి భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని ఆ గ్రామ మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గడిపె విజయ విజయ్ కుమార్ లు ఆరోపించారు. ఈ మేరకు ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. గ్రామంలోని దళితుల వ్యవసాయ భూమి, శ్మశాన వాటికలోని కొంత భూమిని బుచ్చిరెడ్డి ఆక్రమించుకున్నాడని తెలిపారు. అంతేగాక హుస్సేన్ పల్లి నుంచి మైలారం వరకు జరుగుతున్న కట్ట మరమ్మతు పనులను నిలిపివేశారని, కట్టను జేసీబీతో తవ్వించి కొంత భూమిని తన వ్యవసాయ భూమిలో కలుపుకున్నాడని చెప్పారు. దళితులకు చెందిన భూమిని కొనుగోలు చేశాడని, కానీ కొనుగోలు చేసిన భూమి కాకుండా మిగిలిన భూమిని అక్రమంగా కబ్జా చేశాడని, ఇదేంటని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని వెల్లడించారు. సాగు భూమి పక్కనే ఉన్న పిల్లకాలువను సైతం ఆక్రమించాడని తెలిపారు. అధికార పార్టీ, భూపాలపల్లి ఎమ్మెల్యే



గండ్ర సత్యనారాయణరావు అండదండలతోనే ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. కాబట్టి అధికారులు వెంటనే స్పందించి బుచ్చిరెడ్డి ఆక్రమించుకున్న భూములపై సర్వే చేయాలని కోరారు. శ్మశాన వాటికకు, చెరువు కట్టకు హద్దులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. బుచ్చిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుని గ్రామస్తులకు న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదిపాల తిరుపతిరెడ్డి, దూదిపాల రాజిరెడ్డి, అరిజెల సాంబరెడ్డి, నూనె కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

# చేపడితే ఉపేక్షించేది లేదు

### మున్సిపల్ కమిషనర్ కే.సుష్మ





**పరకాల, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి):** పరకాల పురపాల సంఘం లో నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు నిర్మిస్తే ఉపేక్షించేది లేదని పరకాల మున్సిపల్ కమిషనర్ కే సుష్మ హెచ్చరించారు. ఇండ్ల నిర్మాణాలు జరిపే యజమానులు తప్పనిసరిగా కార్యాలయ అనుమతి పొంది నిబంధనలు మేరకే ఇంటి నిర్మాణం జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని వేల్లంపల్లి రోడ్డు, ఆదర్శనగర్ లో కాలువను ఆక్రమించుకొని నిర్మించిన నిర్మాణాల ను తొలగించడం జరిగిందని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న నిర్మాణాల పూర్తి సమాచారం సేకరించామని వీటిలో అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు అయితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నవోదు చేయండి.

### ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యునికి కి ఫిర్యాదు చేసిన గిరిజన మహిళ

**మహాముత్తారం,సెప్టెంబర్ 15. ప్రజాజ్యోతి :** తెలంగాణ గ్రామీణ బ్యాంకు పూర్వ మేనేజర్ సంతోష్ క్రాప్ లోని విషయంలో తనను మోసం చేశాడని అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివారం రాత్రి రామగుండంలో మహ ముత్తారం మండలం సి%శీ%గంపల్లి గ్రామానికి చెందిన కొప్పుల చంద్రక్క తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు లక్ష్మీనారాయణ కు ఫిర్యాదు చేశారు.తాను ఒక మారుమూల ప్రాంతానికి చెందిన ఆదివాసి నిరక్షరాశులని గత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో తాను వ్యవసాయ రుణం కొరకు దరఖాస్తు చేసుకోగా నాకు తెలియకుండా 2023.12.30న రుణం మంజూరు చేసి బ్యాంకు మేనేజర్ సంతోష్ అతని అనుచరుడు ముక్కర కేశవులు మోసం చేశారని నా ఖాతా నుండి అదే రోజు ముక్కెరా కేశవులు ఖాతాకు బ్యాంకు మేనేజర్ జమ చేసి పంచుకున్నారని తెలిపారు. నా డబ్బులు నాకు ఇవ్వాలని బ్యాంకు చెట్టు 3 నెలలు తిరిగిన ఫలితం లేదని కమిషనన్ వద్ద ఆవేదన వ్యక్తం చేసింది.తనకు మద్దతుగా ప్రజా సంఘాలు యితర నాయకులు శాంతియుతంగా ధర్నా చేస్తే వారిపై కేసు పెట్టించాడని ఆమె తెలిపింది.వారం క్రితం మహా ముత్తారం ఎస్సైకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం



లేదని ఆవేదన వ్యక్తం చేసింది.సమగ్ర విచారణ జరిపించి బ్యాంకు మేనేజర్ సంతోష్ ముక్కెర కేశవులు పై నిరక్ష రాశు లయిన గిరిజన మహిళపై మోసం చేసినందుకు బెదిరించినందుకు ఉద్దేశపూర్వకంగా ఇబ్బందిపెట్టినందుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కమిషనర్ కు ఫిర్యాదు చేసింది.ఆమె వెంట ప్రజా సంఘాల నాయకులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్, పీక కిరణ్, రామగిరి రాజు బిఆర్ఎస్ నాయకుడు రాజి రెడ్డి బొంకురి మధు, మేడిపల్లి పాపయ్య ఉన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముందు పెన్షన్ పెంచాలని వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల మహా ధర్నా

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అన్ని రకాల చేయూత పెన్షన్లు దారులకు రూ 4 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా సోమవారం కొడకండ్ల మండల తహసీల్దార్ కార్యాలయం ముందు విహెచ్ పిఎస్ మండల అధ్యక్షుడు వీరదాసు నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం లో నవీన్ కుమార్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ, పక్క రాష్ట్రంలో అయినటువంటి రాష్ట్రంలో వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నారని, తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు. 2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు, మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని, పించను



పెంచుతారనే కాంగ్రెస్ పార్టీ కీ ఆవకాశం ఇచ్చామని, ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ ఉండకపోతే తగిన తీర్పును ఇస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ కోల చంద్రమోహన్ కు వినతిపత్రం అంజేసారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల దివ్యాంగులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ పెంచాలని మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడి.

**నల్లబెల్లి /సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల తాసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం విహెచ్పీఎస్, ఎంఆర్పీఎస్ చేయూత పెన్షనుదారుల ఆధ్వర్యంలో ముట్టడి చేశారు. ఈ కార్యక్రమం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టబడింది.ఈ సందర్భంగా నల్లబెల్లి మండల ఇంచార్జ్, జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మయ్య మాదిగ మాట్లాడుతూ, “పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ మొత్తాన్ని పెంచుతామని హామీ ఇచ్చి వృద్ధులు, వితంతులు, వికలాంగులు, చేయూత పింఛనుదారుల నుండి ఓట్లు సాధించారు. కానీ 22 నెలలు గడచినా ఇప్పటివరకు పెన్షన్ పెంపు జరగలేదు. ఇది పింఛన్ దారుల పై మోసం చేసినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు తహసిల్దార్ ముప్పు కృష్ణకు. వినతిపత్రం అందజేయగా, ఈనెల 20వ తేదీన మండలంలోని ప్రతి గ్రామపంచాయతి కార్యదర్శులకు వినతిపత్రాలు ఇస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెన్షన్లు పెంచాలని, లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పరికి రత్నం మాదిగ, విహెచ్పీఎస్ విజయ్ కుమార్ మాదిగ, దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య. పోలేపాక



అరుణ్, మామిడిపెల్లి భాస్కర్‌తో పాటు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీతా నేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రం అందజేసిన

# జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి నియోజకవర్గ సమస్యలపై విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రజల ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జనగామ పట్టణంలోని రైల్వే బ్రిడ్జిపై స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని పారిశుద్ధ్య పనులు మెరుగుపరిచేందుకు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా బరియల్ గ్రౌండ్స్ కబ్రస్తాన్ నిర్వహణ చేపట్టాలన్నారు. వ్యవసాయ మార్కెట్ రోడ్డుకి దగ్గరగా వర్షపు నీరు వెళ్లే విధంగా రోడ్డు డ్యామ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. బాణాపురంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ కాలనీ లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా డ్రైనేజీ తోపాటు ఇంటర్నల్ రోడ్స్ చేపట్టాలన్నారు. సర్వేనెంబర్ 53/1లో ఇల్లు నిర్మించుకున్న వారికి ఇంటి నెంబర్లు కేటాయింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అదనంగా నిధులు కేటాయింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలలో ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి అన్నారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్స్ పంపిణీ కొరకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు చెక్కుల పంపిణీ



**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సోమవారం కొడకండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు 41,04,756/- లక్షల రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం, 21 మంది అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందిన లబ్ధిదారులకు10,62,500/- లక్షల రూ, సీఎం సహాయనిధి చెక్కులను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో మేలు చేస్తున్నాయని, పేదల పెళ్లిళ్లలో ఈ పథకాలు భరోసా కలిగిస్తున్నాయని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఒక అండగా నిలుస్తోందని, ఈ సాయంతో ఎన్నో కుటుంబాలు తిరిగి నిలబడ్డాయని పేర్కొన్నారు. ప్రతి అర్హుడి ఇంటికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నాను. పేద ప్రజల సమస్యలను నా సమస్యలుగా భావించి, ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా శ్రమిస్తాను అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ తమ ఆర్థిక సమస్యల పరిష్కారంలో సహకరించినందుకు ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.